**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ **సారథి**

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక

**టీవీ రిపోర్టర్లు కావలెను**

A.P VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499

యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్‌ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | శనివారం 13-09-2025 | సంపుటి : 11 | సంచిక : 216 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణం

## రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించిన ద్రౌపది ముర్ము
## హాజరైన ప్రధాని మోడీ, పలువురు ప్రముఖులు



న్యూఢిల్లీ,సెప్టెంబర్12: భారత నూతన ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీతోపాటు-, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. మాజీ రాష్ట్రపతులు, మాజీ ప్రధానులు, మాజీ ఉప రాష్ట్రపతులనూ ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉప రాష్ట్రపతులు జగదీప్ ధన్‌ఖడ్, వెంకయ్యనాయుడు, హామీద్ అన్సారీ తదితరులు కూడా హాజరయ్యారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, పియూష్ గోయెల్, ధర్మేంద్ర ప్రదాన్ సహా పలువురు కేంద్ర మంత్రులు, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, ఎన్డీయే కూటమికి చెందిన నేతలు, ఎంపీలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఉప రాష్ట్రపతి ఎన్నికకు ఈనెల 9న జరిగిన పోలింగ్‌లో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ తన సమీప ప్రత్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఎన్నిక లాంఛనాలన్నీ పూర్తి కావడంతో గురువారం మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేశారు. దీంతో మహారాష్ట్ర బాధ్యతలను గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు రాష్ట్రపతి ముర్ము అప్పగించారు. ఆర్ఎస్ఎస్, జన్‌సంఘ్ లాంటి సంస్థలతో 16 ఏండ్లకే రాధాకృష్ణన్ రాజకీయ జీవితం ప్రారంభమైంది. 1996లో తమిళనాడు బీజేపీ కార్యదర్శిగా, 2003 నుంచి 2006 మధ్య అధ్యక్షుడిగా పనిచేశారు. ఆ సమయంలో ఆయన రాష్ట్రంలో 93 రోజుల పాటు 19 వేల కి.మీ రథయాత్ర నిర్వహించారు. 2024, జూలై 31న ఆయన మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు జార్ఖండ్ గవర్నర్‌గా ఏడాదిన్నర పాటు చేశారు.

# రానున్న దశాబ్దకాలంలో మారనున్నరూపురేఖలు

## ఖఠిన చర్యలతో అభివృద్ధి వైపు దూసుకెళ్తున్నాం
## స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యంతో అభివృద్ధి ప్రణాళికలు
## అమరావతిలో నిర్వహించినకాన్క్లేవ్‌లో చంద్రబాబు




అమరావతి,సెప్టెంబర్12:భారతదేశానికి నాలుగోసారీ ప్రధానిగా నరేంద్రమోదీనే ఉంటారని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. వచ్చే దశాబ్దంలో ఏపీతోపాటు, దేశంలో అద్భుతాలు జరుగు తాయని ఆయన అన్నారు. ఒక సీఎంగా భావితరాల కోసం ఆలోచన చేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతిలో నిర్వహించిన ఓ ప్రైవేట్ కాంక్లేవ్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు. వచ్చే దశాబ్ద కాలంలో ఏపీ రూపురేఖలు ఎలా ఉండబోతున్నాయనే అంశాన్ని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ఆవిష్కరించారు. 1994లో చాలా కఠిన నిర్ణయాలు తీసుకున్నా. 1999లో గెలిచా. 1999 ప్రభుత్వం వచ్చాక ఓ తపనతో పని చేశా. కొంచెం బ్యాలెన్స్ చేయలేకపోయాం. కానీ ఇప్పుడు పూర్తి బ్యాలెన్స్ చేస్తున్నాం. సంపద సృష్టిస్తున్నాం.. పేదలకు అందిస్తున్నాం. భారత ప్రధానిగా నాలుగోసారి కూడా మోదీనే వస్తారు. రాష్ట్రంలో కూడా ఎన్డీఏ ప్రభుత్వమే వస్తుంది. ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు అని చంద్రబాబు తేల్చి చెప్పారు. ఏపీలోని స్టేక్ హోల్డర్లను భాగస్వాములను చేస్తూ ఈ తరహా కాంక్లేవ్ నిర్వహించడం మంచి పరిణామం అని సీఎం చంద్రబాబు అన్నారు. విజన్ రూపకల్పన చేయడమే కాదు.. దాన్ని సాధ్యం చేసే దిశగా పని చేయాలని ఆయన సూచించారు. జాతీయ స్థాయిలో వికసిత్ భారత్-2047, రాష్ట్ర స్థాయిలో స్వర్ణాంధ్ర-2047 డాక్యుమెంట్లను సిద్ధం చేశామని తెలిపారు. భారతీయులకు సరైన గుర్తింపు లేని సమయంలో తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి భారతదేశం అభివృద్ధి అన్ స్టాపబుల్ గా మారింది. 2038 నాటికి భారతదేశం నెంబర్-1 అవుతుంది. ఇందులో తెలుగు వారి పాత్ర ప్రధానంగా ఉండాలని భావిస్తున్నానని అన్నారు.




# సూపర్ సిక్స్‌లో 90 శాతం అమలు

## ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అమలుచేసి చూపాం
## పురపాలక శాఖమంత్రి నారాయణ వెల్లడి




విజయవాడ,సెప్టెంబర్12: సూపర్ సిక్స్‌లో 90 శాతం అమలు చేసేశామని మంత్రి నారాయణ తెలిపారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ల ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేసిన డైరెక్టర్లను సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన స్వచ్ఛ భారత్‌కు అనుగుణంగా స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఏర్పా-టైందని తెలిపారు. స్వచ్ఛమైన తాగు నీరు, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ ప్రజలకు ఎంతో కీలకమైందని చెప్పారు.రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులున్నా.. ఇప్పటికే సూపర్ సిక్స్‌లో 90 శాతం అమలు చేశామన్నారు. స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు- వివరించారు. 85 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ వేస్ట్‌ను ఏడాదిలోగా తొలగించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని వెల్లడించారు. ఇప్పటివరకూ 81 లక్షల టన్నుల చెత్త తొలగించినట్లు- చెప్పారు. ముఖ్యమంత్రి ఇచ్చిన టార్గెట్ అక్టోబర్ రెండో తేదీకి ముందుగానే 85 లక్షల టన్నుల వేస్ట్‌ను తొలగిస్తామని పేర్కొన్నారు. చంద్రబాబు ఆదేశాలతో మున్సిపాలిటీ-ల్లో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని.. రాష్ట్రంలో 10 వేస్ట్ టు- ఎనర్జీ ఎ÷-లాంట్‌లు ఏర్పాటు- చేయాలని 2014లో నిర్ణయించినట్లు- గుర్తుచేశారు. ఇప్పటికే ఉన్న రెండు ఎ÷-లాంట్లకు అదనంగా త్వరలో కొత్తగా ఆరు ఎ÷-లాంట్ల నిర్మాణాలు ప్రారంభం కానున్నాయని వివరించారు. ఈ ఎ÷-లాంట్లు- అందుబాటు-లోకి వస్తే ప్రతి రోజూ వచ్చే 7000 టన్నుల చెత్తలో 6500 టన్నుల చెత్త విద్యుత్‌గా మారిపోతుందన్నారు. అదే జరిగితే దేశంలోనే ఏపీ నెంబర్ వన్ అవుతుందని చెప్పుకొచ్చారు.రాబోయే మూడేళ్లలో ప్రతి ఇంటి నుంచి వచ్చే నీటిని ట్రీ-ట్‌మెంట్ ఎ÷-లాంట్ల ద్వారా ట్రీ-ట్ చేసి బయటకు పంపిస్తామన్నారు. మున్సిపాలిటీ-లు, పంచాయతీల్లో డ్రైనేజీల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు- పేర్కొన్నారు. రాబోయే మూడేళ్లలో ప్రతి ఇంటికీ 100 శాతం స్వచ్ఛమైన తాగు నీరు కుళాయిల ద్వారా అందిస్తామని ప్రకటించారు. కార్పోరేషన్ బోర్డు చైర్మన్, డైరెక్టర్లు, అధికారులతో కలిసి స్వచ్ఛ ఏపీ దిశగా పని చేస్తారని కోరుకుంటు-న్నట్లు- నారాయణ చెప్పారు.

# మణిపూర్ సహా ఐదు రాష్ట్రాల్లో మోదీ పర్యటన

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మణిపూర్ సహా ఐదు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. మణిపూర్‌తో పాటు మిజోరం అసోం పశ్చిమబెంగాల్ బిహార్ లలో ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకూ ఆయన పర్యటిస్తారని, రూ.71,800 కోట్ల విలువైన పలు ప్రాజెక్టుల ప్రారంభం, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారని ప్రధానమంత్రి కార్యాలయం శుక్రవారంనాడు ఒక ప్రకటనలో తెలిపింది.ప్రధాని మిజోరం పర్యటనలో భాగంగా శనివారం ఉదయం 10 గంటలకు ఐజ్వాల్‌లో రూ.9,000 కోట్లు విలువచేసే పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు శంకుస్థాపనలు చేస్తారు. బహిరంగ సభలో ప్రసంగిస్తారు. మణిపూర్‌లోని చౌరాచాంద్‌పూర్‌లో మధ్యాహ్నం 12.30 గంటలకు రూ.7,300 కోట్లు విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 2.30 గంటలకు ఇంఫాల్‌లో రూ.1.200 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. అనంతరం సాయంత్రం 5.30 గంటలకు అసోంలో పర్యటించి గౌహతిలో జరిగే భారతరత్న భూపెన్ హజారికా శతజయంతి ఉత్సవాల్లో పాల్గొంటారు. బహిరంగ సభలో పాల్గొంటారు.కాగా, 14వ తేదీ ఆదివారంనాడు అసోంలో పర్యటిస్తారు.



రూ.18,530 కోట్లు సదుపాయాలు, పారిశ్రామిక అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 11 గంటలకు దరంగ్ జిల్లాలో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన బహిరంగ సభలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1.45 గంటలకు గోలఘాట్ వద్ద అసోం బయో-ఇథనాల్ ప్రైవేట్ లిమిటెడ్ రిఫైనరీ ప్లాంట్‌ను ప్రారంభిస్తారు. పాలీప్రొఫైలిన్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేస్తారు.ఈనెల 15వ తేదీన పశ్చిమబెంగాల్‌లో ప్రధాని పర్యటించి ఉదయం 9.30 గంటలకు కోల్‌కతాలో జరిగే 16వ కంబైన్డ్ కమాండర్స్ కాన్ఫరెన్స్-2025లో పాల్గొంటారు.

# తురకపాలెం సమస్యలపై ప్రత్యేక దృష్టి

## పరీక్షల నివేదికలు రాగానే చర్యలు
## న్యూ రాజరాజేశ్వరి పేటలో అదుపులోడయేరియా
## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్



విజయవాడ,సెప్టెంబర్12:తురకపాలెంలో అనారోగ్య సమస్యలు, పలువురి మృతికి గల కారణాలపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో దృష్టి సారించిందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ అన్నారు. అక్కడి ప్రజలకు అన్ని రకాల పరీక్షలు చేయిస్తున్నామని.. నివేదికలు రాగానే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామలో వంద పడకల ఏరియా ఆస్పత్రి భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు.

# రాష్ట్రంలో ఎరువుల కొరత లేదు

## అన్ని రకాల ఎరువులు సరిపడా నిల్వలు
## మరోమారు స్పష్టం చేసిన అచ్చన్నాయుడు

విజయవాడ,సెప్టెంబర్12: రాష్ట్రంలో ఎరువులకు ఎటువంటి కొరత లేకుండా అందుబాటులో ఉన్నాయని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మరోమారు స్పష్టంచేశారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. విజయవాడలోని క్యాంప్ ఆఫీస్‌లో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం యూరియా, డీఏపీ, పొటాష్, కాంప్లెక్స్ ఎరువులు సహా అన్నిరకాల ఎరువులు సరిపడా నిల్వలుగా ఉన్నాయని తెలిపారు. జిల్లాల వారీగా ఎరువుల నిల్వలను పరిశీలిస్తూ, కలెక్టర్లు, వ్యవసాయ



శాఖాధికారులతో ప్రతిరోజూ సమీక్షలు జరుగుతున్నాయని అన్నారు. మార్కెట్‌లో ఎరువుల కొరత లేకుండా, రైతుల అవసరాలకు అనుగుణంగా సరఫరాలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. రైతుల కోసం కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, ఒక్క రైతు కూడా ఇబ్బందులు పడకుండా చూడటమే లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.

## వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం, ఏపీలో రాబోయే మూడు రోజుల్లో వర్షాలు

అమరావతి, సెప్టెంబర్ 12: పశ్చిమ మధ్య, దానికి ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతం(ఃజీఎ నీట ఃవనిణజీశ్రీ)లో అల్పపీడనం ఏర్పడింది. ఇది ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరంలో కేంద్రీకృతమై ఉంది. రానున్న 48 గంటల్లో దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర, దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా పశ్చిమ వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉంది. దీని ప్రభావంతో రాష్ట్రంలో మూడు రోజులు అక్కడక్కడా పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది.ఉత్తరాంధ్ర జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.



# సంపాదకీయం

శనివారం 13-09-2025

## రుతుపవనాల తీరు మారిందా?

### వానలు ఎందుకు ఎక్కువ పడుతున్నాయి

భారతదేశంలో రుతుపవనాలు తీవ్రంగా మారాయి. అసాధారణ వర్షాల వల్ల దేశంలోని సగం ప్రాంతం వరదల్లో చిక్కుకుంద. పంజాబ్‌లో 1988 తర్వాత అత్యంత తీవ్ర స్థాయిలో వరదలు కనిపిస్తున్నాయి.పంజాబ్, హరియాణా, రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల్లో 24 గంటల వ్యవధిలోనే సాధారణం కంటే 1000 శాతానికి మించి అధికంగా వర్షాలు పడ్డాయని భారత వాతావరణ శాఖ తెలిపింది.వాయువ్య భారతదేశంలో ఆగస్టు 28 సెప్టెంబర్ 3 మధ్యన వర్షపాతం సగటు కంటే 180 శాతం ఎక్కువగా ఉంది.దక్షిణ భారతదేశంలో ఇదే కాలంలో కురిసిన వర్షం సగటు వర్షపాతం కంటే 73 శాతం ఎక్కువగా ఉంది.ఈ వారంలో దేశంలోని అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.వర్షాలు, వరదల కారణంగా దేశంలోని అనేక ప్రాంతాల్లో కొండ చరియలు విరిగిపడ్డాయి.వరదలు పోటెత్తాయి. గ్రామాలు, పట్టణాలు నీట మునిగాయి. వందల మంది మరణించారు.పర్యావరణ మార్పుల కారణంగా రుతు పవనాల తీరు మారుతోంది.ప్రస్తుతం గాలిలో తేమ శాతం పెరుగుతోందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.భూతాపం పెరగడం వల్ల హిందూ మహా సముద్రం, అరేబియా సముద్రం నుంచి వేడి గాలులు వస్తున్నాయి. అందుకే గాలిలో తేమ శాతం పెరుగుతోంది.గతంలో జూన్, జులై, ఆగస్ట్, సెప్టెంబర్‌లో రుతుపవనాలు స్థిరంగా వ్యాపించడం.. వాటి వల్ల వర్షాలు సమానంగా కురవడం జరిగేది.అయితే ప్రస్తుతం పొడి వాతావరణం కొంతకాలం కొనసాగిన తర్వాత కొద్ది ప్రాంతంలో ఒకేసారి పెద్దమొత్తంలో వర్షాలు కురుస్తున్నట్లు తాము గుర్తించామని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.తేమతో నిండిన భారీ మేఘాలు పర్వత ప్రాంతాల్లో కొండలను తాకినప్పుడు చిన్న ప్రాంతంలో పెద్ద వర్షం పడుతోందని నిపుణులు చెబుతున్నారు. దీన్నే క్లౌడ్ బరస్ట్‌గా వ్యవహరిస్తున్నారు.ఆగస్ట్ మొదటి వారంలో హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, కశ్మీర్‌లో భారీ వరదలు వచ్చి కొన్ని ఊళ్లు కొట్టుకుపోవడానికి ఇదే ప్రధాన కారణం.అయితే హిమాలయ రాష్ట్రాల నుంచి దక్షిణాది వైపు వెళ్తే భారీ వర్షాలు, వరదలకు వేరే కారణాలు కనిపిస్తాయి.ఆగస్ట్‌లో పంజాబ్, హరియాణా, దిల్లీని భారీ, అతి భారీ వర్షాలు ముంచెత్తాయి.భారత ఉపఖండంలో ఇప్పటికే ఉన్న రుతుపవన వ్యవస్థ, వెస్టర్న్ డిస్టర్బెన్సెస్ (మధ్యధరా ప్రాంతంలో ఏర్పడే అల్పపీడనాలు, తుపానులు) తూర్పు వైపు ప్రయాణించేటప్పుడు కలవడం వల్ల ఇలా జరుగుతోందని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.స్టర్న్ డిస్టర్బెన్సెస్ తరచూ పైవాతావరణంలో భారీ మొత్తంలో చల్లని గాలులను మోసుకెళుతుంది. కింది వాతావరణంలో రుతుపవనాలు మోసుకెళ్లే వేడి గాలులు, తేమ నిండిన గాలులను ఇవి కలిసినప్పుడు వాతావరణం తీవ్రంగా మారిపోతుంది."రుతుపవనాలు, వెస్టర్న్ డిస్టర్బెన్సెస్ మధ్య అరుదైన వాతావరణ కలయిక ఫలితం ఇది" అని బ్రిటన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ రీడింగ్‌లో వాతావరణ శాస్త్ర విభాగంలో రీసెర్చ్ సైంటిస్ట్ అక్షయ్ దేవరస్ చెప్పారు.ఉత్తరాది రాష్ట్రాలతో పాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు ప్రధాన కారణం రుతుపవనాలు, వెస్టర్న్ డిస్టర్బెన్సెస్ కలయికేనని భారత వాతావరణ శాఖ నిర్ధరించింది."రుతుపవనాలు విస్తృతంగా వ్యాపించి ఉన్నప్పుడు ఇలాంటి కలయిక అసాధారణం. ఎందుకంటే ఈ సమయంలో వెస్టర్న్ డిస్టర్బెన్సెస్ ఉత్తర దిశగా ప్రయాణిస్తాయి" అని దేవరస్ చెప్పారు.ప్రపంచవ్యాప్తంగా పడమర నుంచి తూర్పుకు వీచే బలమైన గాలులే దీనికి కారణమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.గ్లోబల్ వార్మింగ్ కారణంగా ఈ గాలుల మార్గం అనూహ్యంగా మలుపులు తిరుగుతోంది. అంటే ఇవి అంతకు ముందు తమదైన సహజ మార్గంలో వీయడం లేదు.ఇది మిగతా వాతావరణ వ్యవస్థలపైనా ప్రభావం చూపుతోంది.గాలులు వీచే దిశ మారడం వల్ల ప్రపంచవ్యాప్తంగా అసాధారణ వాతావరణ పరిస్థితులు ఏర్పడుతున్నట్లు అధ్యయనాల్లో తేలింది.భారత్‌లోనూ ఇటీవల ఈ పరిస్థితులు కనిపిస్తున్నాయి.దిశ మార్చుకున్న గాలులు ఉత్తరం వైపు వెళ్లాల్సిన వెస్టర్న్ డిస్టర్బెన్సెస్‌ను తూర్పు వైపు మళ్లించాయి."ప్రపంచవ్యాప్తంగా గాలుల దిశ స్థానిక రుతుపవనాల గతిశీలతను ఎలా మారుస్తుందో చెప్పడానికి ఇది సూచిస్తుంది" అని దేవరస్ చెప్పారు.భారతదేశంలోని అనేక ప్రాంతాల్లో అధిక వర్షపాతం వల్లనే వరదలు ఏర్పడుతున్నాయి. అయితే ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటానికి ఇతర కారణాలు కూడా ఉన్నాయి.హిమాలయాలో ఉద్భవించే నదులకు దిగువన ఉన్న ఉత్తర భారతదేశం, పాకిస్తాన్‌లోని అనేక ప్రాంతాలు క్లౌడ్ బరస్ట్, వర్షాలు లేనప్పుడు కూడా వరదల బారిన పడ్డాయి.హిమనీనదాలు వేగంగా కరగడం, అవి వేగంగా ప్రవహించడం వల్ల భూగర్భ సరస్సులు పైకి వచ్చి ఆ ప్రవాహాలను అడ్డుకోవడం వల్ల కృత్రిమ సరస్సులు ఏర్పడటం, వాటి వల్ల వరదలు వస్తున్నట్లు శాస్త్రవేత్తలు విశ్లేషిస్తున్నారు.కచ్చితమైన కారణాలు తెలియనప్పటికీ, గ్లోబల్ వార్మింగ్ వల్ల వేగంగా కరుగుతున్న హిమనీనదాలు, కరిగిపోతున్న మంచు క్షేత్రాలు లాంటివి పర్వత ప్రాంతాల్లో అస్థిర వాతావరణ పరిస్థితుల్ని సృష్టిస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు.పర్వతాల్లో వాలుగా ఉండే ప్రాంతాలను స్థిరంగా ఉంచడానికి మంచు సిమెంట్‌లాగా పని చేస్తుంది.వర్షాలు కురిస్తే ఈ పరిస్థితి మారుతుంది.భూతాపం కారణంగా ఎత్తైన ప్రాంతాల్లో ఎక్కువగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఇక్కడ నీరు ఇంకడం వల్ల నేల మెత్తగా మారుతుంది. దీంతో పర్వతాలు గట్టిదనాన్ని కోల్పోతున్నాయని నిపుణులు చెబుతున్నారు."వర్షం కురిసి, భారీ మొత్తంలో నీరు వరదగా ప్రవహించినప్పుడు ఒకటి రెండు రోజుల్లో పర్వాతాల్లో మంచు అంతా సైంటిస్ట్ జాకబ్ స్టైనర్ అన్నారు.భూతాపం పెరగడం వల్ల వాతావరణంలో సంభవిస్తున్న మార్పులకు తోడు మనుషుల చర్యలు కూడా వరదలకు కారణమవుతున్నాయని శాస్త్రవేత్తలు చెప్తున్నారు.

## దొరకని యూరియా..తప్పని పడిగాపులు

సూర్యాపేట,అర్ధరాత్రి జాగారం చేస్తున్న వీరంతా అన్నం పెట్టే అన్నదాతలు . పంటకు అత్యంత ముఖ్యమైన యూరియా కోసం రాత్రింబవళ్ళ పడిగాపులు కాన్తూ , తమ పంటలను కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు . మీరు చూస్తున్న ఈ రైతుల అరిగోస దృశ్యాలు సూర్యాపేట పీఏసీఎస్ ముందు దర్శనమిస్తున్నాయి . వర్షాలు బాగా పడటంతో పంటలు వేసుకున్న రైతులకు ఇప్పుడు యూరియా అవసరం ఏర్పడింది కానీ, డీలర్ల దగ్గర సరైన మోతాదులో యూరియా దొరకడం లేదు . దీంతో ఎక్కడ యూరియా దొరుకుతుందో తెలుసుకుని, అక్కడికి వెళ్లి బారులు తీరుతున్నారు . తమకు యూరియా దొరుకుతుందో లేదో తెలియకపోయినా, ఒకవేళ దొరికినా, తెల్లారేసరికి నిండుకుంటుందేమోననే భయంతో రాత్రంతా అక్కడే జాగారం చేస్తున్నారు . పగలు దుకాణాల ముందు గంటల తరబడి వేచి చూస్తుండగా యూరియా దొరక్కరాత్రిళ్ళు సైతం జాగారంతో దైన్యంగా విక్రయ కేంద్రాల దగ్గర , గోడౌన్ల ముందు పడిగాపులు కాస్తున్న రైతుల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి . కుటుంబ సభ్యులకు దూరంగా, చలిలో గజగజ వణుకుతూ యూరియా కోసం ఎదురు చూస్తున్న రైతుల దీనస్థితి మనసును కదిలిస్తుంది. పంటలు పండించడానికి ఒక వైపు కష్టపడుతూనే , ఇప్పుడు ఎరువుల కోసం ఇలా అష్టకష్టాలు పడాల్సి వస్తోంది అని రైతులు వాపోతున్నారు .సమాజానికి అన్నం పెట్టే ఈరైతుల దయనీయ పరిస్థితులపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరం ఉంది . యూరియా సరఫరాలో ఉన్న లోపాలను సరిచేసి , రైతులకు సకాలంలో ఎరువులు అందేలా చూడాలని లేకపోతే , తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొని, పెట్టుబడి పెట్టిన రైతులు నష్టపోయే ప్రమాదం ఏర్పడుతుందని రైతు సంఘాలు కోరుతున్నాయి . ఈ సమస్యకు వెంటనే ఒక పరిష్కారం చూపకుంటే, పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపి ఆహార సంక్షోభం ఏర్పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు . రైతుల కష్టాలను తీర్చడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.

అర్ధరాత్రి జాగారం చేస్తున్న వీరంతా అన్నం పెట్టే అన్నదాతలు . పంటకు అత్యంత ముఖ్యమైన యూరియా కోసం రాత్రింబవళ్ళ పడిగాపులు కాస్తూ , తమ పంటలను కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు . మీరు చూస్తున్న ఈ రైతుల అరిగోస దృశ్యాలు సూర్యాపేట పీఏసీఎస్ ముందు దర్శనమిస్తున్నాయి . వర్షాలు బాగా పడటంతో పంటలు వేసుకున్న రైతులకు ఇప్పుడు యూరియా అవసరం ఏర్పడింది కానీ, డీలర్ల దగ్గర సరైన మోతాదులో యూరియా దొరకడం లేదు . దీంతో ఎక్కడ యూరియా దొరుకుతుందో తెలుసుకుని, అక్కడికి వెళ్లి బారులు తీరుతున్నారు . తమకు యూరియా దొరుకుతుందో లేదో తెలియకపోయినా, ఒకవేళ దొరికినా, తెల్లారేసరికి నిండుకుంటుందేమోననే భయంతో రాత్రంతా అక్కడే జాగారం చేస్తున్నారు . పగలు దుకాణాల ముందు గంటల తరబడి వేచి చూస్తుండగా యూరియా దొరక్కరాత్రిళ్ళు సైతం జాగారంతో దైన్యంగా విక్రయ కేంద్రాల దగ్గర , గోడౌన్ల ముందు పడిగాపులు కాస్తున్న రైతుల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి . కుటుంబ సభ్యులకు దూరంగా, చలిలో గజగజ వణుకుతూ యూరియా కోసం ఎదురు చూస్తున్న రైతుల దీనస్థితి మనసును కదిలిస్తుంది. పంటలు పండించడానికి ఒక వైపు కష్టపడుతూనే , ఇప్పుడు ఎరువుల కోసం ఇలా అష్టకష్టాలు పడాల్సి వస్తోంది అని రైతులు వాపోతున్నారు .సమాజానికి అన్నం పెట్టే ఈ రైతుల దయనీయ పరిస్థితులపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరం ఉంది . యూరియా సరఫరాలో ఉన్న లోపాలను సరిచేసి , రైతులకు సకాలంలో ఎరువులు అందేలా చూడాలని లేకపోతే , తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొని, పెట్టుబడి పెట్టిన రైతులు నష్టపోయే ప్రమాదం ఏర్పడుతుందని రైతు సంఘాలు కోరుతున్నాయి . ఈ సమస్యకు వెంటనే ఒక పరిష్కారం చూపకుంటే, పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపి ఆహార సంక్షోభం ఏర్పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు .

## ఎలాన్ మస్క్‌పై ఎల్లిసన్ ఆధిపత్యం..

హైదరాబాద్, సెప్టెంబర్ 12,ప్రపంచ కుబేరుడిగా అర్ధ దశాబ్దంపాటు కొనసాగాడు ఎలాన్ మస్క్. అయితే మస్క్ ఆధిపత్యానికి చెక్ పడింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో విభేదాలు వచ్చిన కొన్ని రోజులకే మస్క్ నంబర్ వన్ స్థానం కోల్పోయాడు. ఇప్పుడు ప్రపంచ కుబేరుడిగా ట్రంప్ ఫ్రెండ్ ఒరాకిల్ సంస్థ అధినేత ఎల్లిసన్ నిలవడం చర్చనీయాంశంగా మారింది.ఒరాకిల్ కంపెనీ ఇటీవల విడుదల చేసిన ఆదాయ నివేదిక ఆర్థిక మార్కెట్‌లో సంచలనం సృష్టించింది. కృత్రిమ మేధస్సు (ఏఐ) కస్టమర్ల నుంచి డేటా సెంటర్ సామర్థ్యానికి భారీ డిమాండ్‌తో ఒరాకిల్ షేర్లు ఒక్క రోజులో 40% పెరిగాయి. ఈ ఆర్థిక విజయం ల్యారీ ఎల్లిసన్ సంపదను 101 బిలియన్ డాలర్లకు పెంచి, 393 బిలియన్ డాలర్లకు చేర్చింది. దీంతో ఎలాన్ మస్క్‌ను (385 బిలియన్ డాలర్లను) అధిగమించి, బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్‌లో అగ్రస్థానానికి చేరాడు.ఒరాకిల్ సీఈవో సఫ్రా కాట్జ్ ప్రకారం, కంపెనీ ఈ త్రైమాసికంలో నాలుగు బిలియన్ డాలర్ల కాంట్రాక్ట్‌లపై సంతకం చేసింది. రాబోయే నెలల్లో మరిన్ని భారీ ఒప్పందాలు ఖాయమని ఆమె తెలిపారు. ఏఐ సాంకేతికతకు సంబంధించిన డేటా సెంటర్ సేవలకు పెరుగుతున్న డిమాండ్‌ను ఒరాకిల్ సమర్థవంతంగా అందిపుచ్చుకోవడం ఈ విజయానికి ప్రధాన కారణం. ఈ వ్యూహం కంపెనీ మార్కెట్ విలువను గణనీయంగా పెంచింది, ఎల్లిసన్ సంపదను కొత్త శిఖరాలకు చేర్చింది.81 ఏళ్ల ల్యారీ ఎల్లిసన్ 1977లో ఒరాకిల్‌ను స్థాపించాడు. 2014 వరకు సీఈవోగా సేవలందించారు. ప్రస్తుతం ఛైర్మన్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్‌గా కొనసాగుతున్న ఆయన, కంపెనీ సాంకేతిక ఆవిష్కరణలకు మార్గదర్శకుడిగా ఉన్నారు. ఎల్లిసన్ వ్యాపార దూరదృష్టి, ఏఐ, క్లౌడ్ సాంకేతికతలపై దృష్టి సారించడం వల్ల ఒరాకిల్ ప్రపంచ టెక్ దిగ్గజంగా ఎదిగింది. ఆయన వ్యక్తిగత సంబంధాలు, ముఖ్యంగా

ట్రంప్‌తో సన్నిహిత సంబంధాలు, ఒరాకిల్‌కు వ్యాపార అవకాశాలను మరింత విస్తరించాయని విశ్లేషకులు భావిస్తున్నారు.ఎలాన్ మస్క్ గతంలో ప్రపంచ కుబేరుడిగా ఆధిపత్యం చెలాయించినప్పటికీ, ఒరాకిల్ షేర్ల ఊపందిస్తూ ఎల్లిసన్ అతన్ని అధిగమించారు. టెస్లా, స్పేస్‌ఎక్స్ వంటి కంపెనీలతో మస్క్ సంపద గణనీయంగా ఉన్నప్పటికీ, ఒరాకిల్ ఇటీవలి ఆర్థిక విజయం ఎల్లిసన్‌ను ముందంజలో నిలిపింది. ఈ ఆర్థిక మైలురాయి టెక్ పరిశ్రమలో ఏఐకు పెరుగుతున్న ప్రాముఖ్యతను, అలాగే ఒరాకిల్ యొక్క వ్యూహాత్మక విజయాన్ని సూచిస్తుంది.

## కొత్త కార్డుల కష్టాలు

### ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు

వరంగల్, సెప్టెంబర్ 12,తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసిన ప్రభుత్వం.. కొత్త వారికి కూడా సెప్టెంబర్ కోటా రేషన్ విడుదల చేసింది. అయితే వీరిలో చాలా మందికి డీలర్లు రేషన్ ఇవ్వడం లేదు. కారణం ఈకేవైసీ పూర్తి చేయకపోవడం. కొందరు ఈకేవైసీ పూర్తి చేసినా.. ఆధార్ అప్‌డేట్ లేకపోవడంతో వారి రేషన్ కార్డు ఈకేవైసీ రావడం లేదు. దీంతో వారంతా ఆధార్ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేసింది. జూన్ నెలలోనే మూడు నెలల రేషన్ పంపిణీ చేసిన ప్రభుత్వం సెప్టెంబర్ 1 నుంచి తిరిగి రేషన్ పంపిణీ ప్రారంభించింది. కొత్తగా రేషన్ కార్డు పొందిన వారికి కూడా సెప్టెంబర్ నుంచి రేషన్ పంపిణీ చేస్తున్నారు. అయితే కొత్తగా కార్డు పొందిన వారితో పాటుగా.. పాత రేషన్‌కార్డు హోల్డర్లకు ఆధార్ కార్డుకు సంబంధించిన ఓ ఇష్యూ వల్ల సమస్య ఎదుర్కొంటున్నారు. దీంతో డీలర్లు వారికి బియ్యం ఇవ్వడం లేదు. ఇంతకు సమస్య ఏంటి అంటే..రేషన్‌కార్డు దారులు ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత రెండేళ్ల నుంచి చెబుతూనే ఉన్నాయి. పైగా ఈకేవైసీ అప్‌డేట్ కోసం గడువు పెంచుతూపోతున్నాయి. అయినా సరే ఇంకా కొందరు ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేయలేదు. అలానే తాజాగా మంజూరు చేసిన కొత్త రేషన్‌కార్డుల్లో కొత్తగా సభ్యులను చేర్చారు. వీరికి కూడా సెప్టెంబర్ నెలకు సంబంధించిన రేషన్ కోటా విడుదల చేశారు. అయితే వీరంతా బియ్యం పొందాలంటే కచ్చితంగా ఈకేవైసీ చేయించాల్సిందే అంటున్నారు డీలర్లు. చాలా వరకు జిల్లాల్లో సుమారు 80 శాతం మందికి ఈకేవైసీ పూర్తి కాగా.. మరో 20 శాతం మంది మాత్రం ఇంకా పూర్తి చేయలేదు. దీంతో వారికి రేషన్ బంద్ చేస్తామని డీలర్లు చెబుతున్నారు.అయితే వీరిలో కొందరు ఈకేవైసీ చేయించుకున్నప్పటికీ.. వీరి వేలి ముద్రలు అప్‌డేట్ కావడం లేదు. దీని గురించి ఆరా తీయగా.. సదరు వ్యక్తుల ఆధార్ కార్డు అప్‌డేట్ కాలేదని.. అందుకే వారి ఈకేవైసీ ప్రక్రియ పూర్తి కాలేదని తెలిసింది. చిన్నారులకు ఆధార్ కార్డు అప్‌డేట్ చేయకపోవడం వల్ల వారు ఈకేవైసీకి దూరం అయ్యి.. రేషన్ బియ్యం పొందలేని పరిస్థితి నెలకొంది. దీంతో వీరంతా ఆధార్ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు.అయితే పలు జిల్లాల్లో ఆధార్ కేంద్రాలు తక్కువగా ఉండటంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. కొన్ని మండలాల్లో ఆధార్ కేంద్రాలు లేవు. దీంతో వీరు ఇతర మండలాలకు వెళ్తున్నారు. దీంతో పలు ఆధార్ కేంద్రాల వద్ద జనాలు పెద్ద సంఖ్యలో క్యూ కడుతున్నారు. అధికారులు మరిన్ని ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారం అవుతుంది అంటున్నారు. దీనిపై అధికారులు స్పందిస్తూ ఆలస్యం అయినా పర్లేదు కానీ.. ప్రతి ఒక్కరు ఈకేవైసీ చేయించుకుంటే మంచిది అంటున్నారు. ఆధార్‌కు ఈ–పాస్ యంత్రాన్ని అనుసంధానం చేయడంతో.. తప్పుడు వ్యక్తులు బియ్యం తీసుకోవడానికి వీలుండదు. అందుకే కేవైసీ నిబంధన తప్పనిసరి చేశారు.

## ఆర్య వైశ్య మహిళా సంఘం జిల్లా కోశాధికారిగా రావికంటి రేణుక

### -హర్షం వ్యక్తం చేసిన ఆర్యవైశ్య సంఘం నాయకులు

మంథని, పెద్దపెల్లి జిల్లా ఆర్య వైశ్య మహిళా సంఘం కోశాధికారిగా మంథని పట్టణానికి చెందిన రావికంటి రేణుక నియామకమయ్యారు.ఈ మేరకు పెద్దపల్లి జిల్లా ఆర్య వైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి అల్లంకి లింగమూర్తి నియామకపు ఉత్తర్వులను శుక్రవారం జారీ చేశారు. గతంలో రేణుక సంఘానికి చేసిన సేవలను గుర్తించి వారి అనుభవాలను దృష్టిలో పెట్టుకొని పెద్దపెల్లి జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు నల్మాసు ప్రభాకర్ అనుమతితో జిల్లా మహిళా సంఘానికి సేవలందించడం కొరకు జిల్లా కోశాధికారిగానియమించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రావికంటి రేణుక మాట్లాడుతూ తన సేవలను గుర్తించి జిల్లా కోశాధికారిగా నియమించిన ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు నల్మాసు ప్రభాకర్ కు, నా నియామకానికి సహకరించిన ఆర్యవైశ్య సంఘం మంథని పట్టణ గౌరవాధ్యక్షుడు ఓల్లాల సత్యనారాయణ, నాయకుడు కొమురవెల్లి విజయ్ కుమార్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు ఎల్లంకి వంశీ, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఓల్లాల నాగరాజు, పట్టణ ఉపాధ్యక్షుడు రాచర్ల నాగరాజు, మంథని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్,

## ఇండియా కూటమిలో క్రాస్ ఓటింగ్ చిచ్చు




న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12, ఉపరాష్ట్రపతి ఉప ఎన్నికల్లో ఇండియా కూటమికి పెద్దగా ఆశలు లేవు. కాకపోతే ఏకపక్షం కాకుండా పోటీ ఇవ్వాలనేదే ఆ కూటమి అసలు ఉద్దేశం. అందువల్లే రేవంత్ చెప్పిన మాటకు రాహుల్ తల ఊపాడు. ఇండియా కూటమిలో పెద్దలను కూడా ఒప్పించాడు. దీంతో రేవంత్ పరపతి జాతీయస్థాయిలో పెరిగింది. ఇది సహజంగానే గులాబీ పార్టీకి నచ్చదు కాబట్టి ఓటింగ్ కు దూరంగా ఉంది. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో 0 సీట్లు వచ్చినప్పటికీ.. రాజ్యసభ ప్రకారం నాలుగు ఓట్లు గులాబీ పార్టీకి ఉన్నాయి. కాకపోతే ఓటింగ్ కు దూరంగా ఉండి పరోక్షంగా ఎన్డీఏ కూటమికి సపోర్ట్ చేసింది. మీదికేమో మేము తెలంగాణ ప్రజలకు మాత్రమే సభార్డినేట్ అంటూ గొప్ప గొప్ప మాటలు చెబుతోంది. అధికారం కోల్పోయిన తర్వాత గులాబీ పార్టీ మరింత ప్రజాస్వామ్య పార్టీగా రూపాంతరం చెందుతోంది.సుదర్శన్ రెడ్డి మీద అమిత్ షా చేసిన ఆరోపణలు ఒక్కసారిగా జాతీయస్థాయిలో ప్రచారానికి నోచుకున్నాయి. దీనికి తోడు సుదర్శన్ రెడ్డి సల్వాజుడుం మీద తాను ఇచ్చిన తీర్పును మరోసారి విలేకరుల సమావేశంలో ప్రస్తావించారు. తద్వారా నక్సలైట్లకు ఇండియా కూటమి పాజిటివ్ అనే సంకేతాన్ని బలంగా తీసుకెళ్లారు. అయితే ఇది కొంతమంది కమ్యూనిస్టులకు.. మరి కొంతమందికి నచ్చవచ్చు గాని.. అంతిమంగా ఓట్లను కురిపించే మంత్రంగా మాత్రం మారలేకపోయింది. అటు రాజ్యసభలో.. ఇటు పార్లమెంట్లో ఎన్డీఏకు బలం ఉంది కాబట్టి రాధాకృష్ణన్ గెలుపు నల్లేరు మీద నడక అయింది. కానీ ఇక్కడే ఇండియా కూటమి పప్పులో కాలు వేసింది. రాధాకృష్ణన్ గెలుపు తర్వాత.. లెక్కించిన ఓట్లలో ఈ విషయం బయటపడింది.వివిధ రాష్ట్రాల్లో జరిగిన ప్రచారంలో ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అందులో ప్రధానమైనది ఆత్మ ప్రబోధానుసారం ఓటు వేయాలని ఓటర్లకు ఆయన ఇచ్చిన పిలుపు.. ఆ పిలుపు ఆయన విజయానికి కాకుండా ఎన్ డి ఏ అభ్యర్థి బలాన్ని మరింత పెంచింది. రాధాకృష్ణన్ కు 19 ఓట్లు అదనంగా పడ్డాయట. అంతేకాదు 15 ఓట్లు చెల్ల లేదట. ఇదే విషయాన్ని ఓట్ల లెక్కింపు తర్వాత బయటపెట్టారు. వాస్తవానికి పార్లమెంట్, రాజ్యసభ కలిపి సభ్యులకు మొత్తం 786 ఓట్లు ఉన్నాయి. ఇందులో భారత రాష్ట్ర సమితి ఓటింగ్లో పాల్గొనేది కాబట్టి.. 782 మంది అభ్యర్థులు మాత్రమే ఓటింగ్ లో పాల్గొన్నారు. నిబంధనల ప్రకారం 394 ఓట్లు వచ్చిన వారు గెలిచినట్టు లెక్క.. ఇప్పటికే ఎన్డీఏకు 425.. ఇండియాకుటమికి 324 మంది సభ్యులు ఉన్నారు. కానీ లెక్కింపు తర్వాత ఎన్డీఏ అభ్యర్థికి అదనంగా 19 ఓట్లు వచ్చాయి. దారుణమైన విషయం ఏంటంటే 15 ఓట్లు చెల్లలేదు. దీనినిబట్టి ఇండియా కూటమి ఆత్మ ప్రబోధానుసారం ఆత్మ విమర్శ చేసుకోవాలి. లేకపోతే మొదటికే మోసం వచ్చే అవకాశం ఉంది.

## ఫేమస్ ఫంక్షన్ హాల్ సీజ్.

హైదరాబాద్, సెప్టెంబర్ 12, పభుత్వ స్థలంలో నిర్మించిన చాలా వరకు నిర్మాణాలు హైడ్రా వచ్చిన తర్వాత ఒక్కోటి బయటకు వస్తున్నాయి. కొంత మంది అక్రమ కట్టాలు విషయంలో ఫిర్యాదు చేసేందుకు హైడ్రా దాక వెల్లకుండా.. ఆ పరిధి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. అక్కడ నిజంగానే అక్రమ కట్టడం జరిగిందా లేదా అనేది అధికారులు నిర్ధారించుకొని వాటిని కూల్చేస్తున్నారు. ప్రభుత్వ స్థలంలో ఏ నిర్మాణాలు చేపట్టవద్దని ప్రభుత్వం చెబుతున్నా.. చాలా మంది పెడచెవిన పెడుతున్నారు. ఈ కోవలోకే వస్తుంది ఈ ఘటన. హైదరాబాద్ లో ఫేమస్ ఫంక్షన్ హాల్ ను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.హైదరాబాద్ నగరంలో ప్రభుత్వ భూములపై అక్రమ కట్టడాలు పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు చర్యలు వేగవంతం చేస్తున్నారు. తాజాగా హిమాయత్‌నగర్‌లో హైదరగూడ అపోలో ఆస్పత్రి ఎదురుగా ఉన్న ఈఎఫ్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌ను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. ఈ స్థలం ప్రభుత్వానికి చెందిందని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో.. పోలీసులు భద్రత కల్పించగా అధికారుల బృందం స్వాధీనం చేసుకుందిఈ వ్యవహారం చాలా కాలంగా న్యాయపరమైన వివాదంలో ఉంది. ఫంక్షన్ హాల్ యజమానులు ప్రభుత్వ భూమిలో వ్యాపారం నడుపుతున్నారని గతంలో కేసు నమోదైంది. చివరికి సుప్రీంకోర్టు తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా రావడంతో ఈ చర్య సపట్టారు. ఈ సందర్భంగా మజ్లీస్ నాయకులు, పోలీసుల మధ్య వాగ్వాదం కూడా చోటుచేసుకుంది.హైడ్రా ఏర్పడిన తర్వాత నగరంలో అనేక అక్రమ నిర్మాణాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటివరకు ప్రజలు అక్రమ కట్టడాలపై ఫిర్యాదులు చేసేందుకు నేరుగా హైడ్రాకు వెళ్లకపోయినా.. పరిధి రెవెన్యూ అధికారులకు సమాచారం అందిస్తే అక్కడి పరిశీలన తర్వాత నిర్మాణం చట్టబద్ధమా కాదా అనేది నిర్ధారిస్తున్నారు. అక్రమంగా తేలితే వాటిని కూల్చివేయడం లేదా స్వాధీనం చేసుకోవడం జరుగుతోంది.ప్రభుత్వం తరచూ ప్రజలకు హెచ్చరికలు జారీ చేస్తోంది. ప్రభుత్వ భూముల్లో ఎలాంటి కట్టడాలు, వ్యాపారాలు, ఫంక్షన్ హాళ్లు లేదా వాణిజ్య ప్రాజెక్టులు చేయకూడదని స్పష్టం చేస్తోంది. అయినప్పటికీ కొంతమంది పెద్దల మద్దతుతో అక్రమంగా భూములను ఆక్రమించి వాణిజ్య కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. ఈఎఫ్ గార్డెన్ ఘటన కూడా అదే తరహాలో వెలుగులోకి వచ్చింది.నగరంలో అనేక ప్రాంతాల్లో ఇలాంటి కేసులు బయటపడుతున్నాయి. శివార్లలో గాని, వాణిజ్య కేంద్రాల్లో గాని అక్రమ కట్టడాలు గుర్తించిన వెంటనే హైడ్రా బృందాలు అక్కడికి చేరుకొని చర్యలు తీసుకుంటున్నాయి. ప్రజలు కూడా ఇలాంటి సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని నిపుణులు సూచిస్తున్నారు. అధికారుల కఠిన చర్యలు కొనసాగితే భవిష్యత్తులో నగరంలో అక్రమ నిర్మాణాల పెరుగుదల తగ్గే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# టీడీపీపైనే బీజేపీ భారం...




హైదరాబాద్, సెప్టెంబర్ 12 తెలంగాణలో( తెలుగుదేశం పార్టీ మరోసారి క్రియాశీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. తెలుగుదేశం పార్టీ ఉమ్మడి రాష్ట్రంలోనే ప్రభావవంతమైన పార్టీగా ఎదిగింది. సుదీర్ఘకాలం అధికారంలో ఉంది. ప్రతిపక్ష పాత్ర కూడా పోషించింది. రాష్ట్ర విభజన తర్వాత మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణలో ఉనికి కోల్పోయింది. అయినా సరే అక్కడ క్యాడర్ కొనసాగుతోంది. ప్రధానంగా సెటిలర్స్ ఉన్న గ్రేటర్ హైదరాబాద్, ఖమ్మం వంటి జిల్లాల్లో ఇప్పటికీ టిడిపి జెండాలు కనిపిస్తూనే ఉన్నాయి. అయితే ఇప్పుడు మరోసారి గ్రేటర్లో తెలుగుదేశం పార్టీ క్రియాశీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. ముఖ్యంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఆసక్తికరంగా మారుతోంది. ఇక్కడి ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఈ స్థానానికి ఎన్నిక అనివార్యంగా మారింది. ఈ ఏడాది చివర్లో ఎన్నిక జరిగే అవకాశం ఉంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తో పార్టీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ప్రకటన రావచ్చు అని అంచనా వేస్తున్నారు. దీంతో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కుతున్నాయి. ప్రధాన పార్టీలు పోటీకి సిద్ధపడుతున్నాయి. కానీ అందరి చూపు తెలుగుదేశం పార్టీ పైనే ఉంది.2014లో మాగంటి గోపీనాథ్ తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే తెలంగాణలో మారిన రాజకీయ ముఖచిత్రంతో ఆయన కెసిఆర్ వెంట అడుగులు వేస్తారు. జూబ్లీహిల్స్ అనేది సెటిలర్స్ ఎక్కువగా ఉండే ప్రాంతం. అయితే మొన్నటి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేయలేదు. అప్పట్లో ఏపీలో ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు అరెస్ట్ అయ్యారు. ఆ సమయంలో ఎన్నికలు రావడంతో టిడిపి బరిలో దిగలేదు. అయితే ఇప్పుడు కూడా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో టిడిపి పోటీ చేసే ఛాన్స్ లేదు. అందుకే ఆ పార్టీ మద్దతు కూడగట్టేందుకు అటు బిఆర్ఎస్, ఇటు బిజెపి ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది.ఎమ్మెల్యే గోపీనాథ్ అనారోగ్యంతో మృతి చెందడంతో.. వచ్చిన ఉప ఎన్నికను ఏకగ్రీవం చేయాలని బిఆర్ఎస్( భావిస్తోంది. కానీ కాంగ్రెస్ పార్టీ ఒప్పుకునే పరిస్థితిలో లేదు. ఇక్కడ బీసీ నేత నవీన్ యాదవ్ కు ఛాన్స్ ఇచ్చే అవకాశం ఉంది. నవీన్ యాదవ్ తండ్రి శ్రీశైలం యాదవ్ కు టిడిపి తో మంచి సంబంధాలు ఉన్నాయి. అందుకే టిడిపి ఓటర్లు నవీన్ యాదవ్ పై మొగ్గు చూపుతారని రేవంత్ అంచనా వేస్తున్నారు. మరోవైపు టిఆర్ఎస్ అభ్యర్థిగా దివంగత మాగంటి గోపీనాథ్ కుటుంబ సభ్యులను బరిలో దించేందుకు కేసిఆర్ నిర్ణయించారు. 2014లో మాగంటి గోపీనాథ్ టిడిపి ద్వారా గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఈ నియోజకవర్గంలో కమ్మ సామాజిక వర్గంతో పాటు సెటిలర్స్ అధికంగా ఉన్నారు. వీరంతా టిడిపి సానుభూతిపరులే. మాగంటి కుటుంబం ఇప్పటికీ చంద్రబాబు కుటుంబంతో సన్నిహితంగా మెలుగుతూ వచ్చింది. అందుకే గోపీనాథ్ మృతి చెందినప్పుడు మంత్రి నారా లోకేష్, బ్రాహ్మణి దంపతులు పరామర్శకు వచ్చారు. మొన్న ఆ మధ్య జూబ్లీహిల్స్ కు సంబంధించి మాట్లాడేందుకు కేటీఆర్ నారా లోకేష్ ను కలిసినట్టు కామెంట్స్ వినిపించాయి. స్వయంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈ ఆరోపణలు చేశారు.ఇంకోవైపు ఏపీలో తెలుగుదేశం పార్టీతో కీలక భాగస్వామిగా ఉంది భారతీయ జనతా పార్టీ. కేంద్రంలో సైతం టిడిపి కీలక భాగస్వామి. సుదీర్ఘకాలం పొత్తు ద్వారా ముందుకు వెళ్లాలని ఆ రెండు పార్టీలు ఒక నిర్ణయం తీసుకున్నాయి. అందుకే ఇప్పుడు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో సైతం బిజెపి తప్పకుండా టిడిపి సహకారం కోరే అవకాశం ఉంది. బిజెపి సైతం టిడిపి మూలాలు ఉన్న నేతకు టికెట్ ఇచ్చేందుకు సిద్ధపడుతున్నట్లు సమాచారం. అందుకే ఇప్పుడు తెలుగుదేశం పార్టీ తెలంగాణలో ముద్ర చాటుకునే అవకాశం వచ్చింది. మరి టిడిపి నాయకత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి

# ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రైతులకు తప్పని యూరియా కష్టాలు

వేకువజాము నుంచే సొసైటీల వద్ద బారులు తీరిన రైతులుసైదాపూర్, చిగురుమామిడి, వేములవాడ మండలాల్లో యూరియా కోసం క్యూ కట్టిన రైతులురైతుకు ఒక బస్తానే ఇస్తున్న అధికారులుకావలసినంత యూరియా దొరక్క ఆవేదనతో అన్నదాతల ఆందోళనయూరియా కష్టాలు రైతులను వెంటాడుతున్నాయి. రోజుకు యూరియా కొరత తీవ్రం అవుతుండడంతో అన్నదాతలు ఆవేదనతో ఆందోళన చెందుతున్నారు. నిద్రలేచింది మొదలు రాత్రి పడుకునే వరకు యూరియా కోసం సొసైటీల వద్ద పడిగాపులు కాసే పరిస్థితి ఏర్పడింది. హుజురాబాద్, హుస్నాబాద్, వేములవాడ నియోజకవర్గాల్లో వేకువజాము నుంచే రైతన్నలు సొసైటీల వద్ద బారులు తీరారు. మహిళలు పురుషులు అనే తేడా లేకుండా అన్నదాతలు క్యూ కట్టి యూరియా కోసం ఎదురు చూశారు. యూరియా లారీ వస్తుందన్న సమాచారంతో సైదాపూర్ మండలం బొమ్మకల్ గ్రామంలో ది విశాల సహకార పరపతి సంఘం వద్దకు రైతులు భారీ సంఖ్యలో చేరారు. టోకెన్ల కోసం క్యూ కట్టారు. పాస్ బుక్కులు ఆధార్ కార్డుల ఆధారంగా రైతు ఒక్కంటికి ఒక్క యూరియా బస్తా మాత్రమే అధికారులు పంపిణీ చేశారు. అటు చిగురుమామిడి మండలం సుందరగిరి లో అదే పరిస్థితి కనిపించింది. యూరియా వస్తుందనే సమాచారంతో పెద్ద సంఖ్యలో రైతులు సొసైటీ సెంటర్ వద్దకు చేరుకొని యూరియా కోసం ఎదురు చూశారు. కావలసినంత యూరియా లభించకపోవడంతో రైతన్నలు ఆవేదనతో ఆందోళన వ్యక్తం చేశారు. వేములవాడలో వ్యవసాయ సహకార సంఘం వద్ద రైతులు వేకువజాము నుంచే క్యూకట్టి నిరసనతెలిపారు.రైతుకుఒకబస్తాకంటేఎక్కువ ఇవ్వకపోవ డంతో ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ ను రైతుకు ఒక బస్తా ఇస్తున్నామని త్వరలోనే స్టాక్ వచ్చిన తర్వాత ఎకరానికి ఒక బస్తా చొప్పున పంపిణీ చేస్తామని అధికారులు ప్రకటించారు. అదను దాటిన తర్వాత ఇచ్చి ఏమి ప్రయోజనమని రైతన్నలు అధికారులను నిలదీశారు. యూరియా దొరకక పలుచోట్ల రైతన్నలు నిరసన ఆందోళన వ్యక్తం చేశారు.

# జూబ్లీహిల్స్ నుంచి కవిత పోటీ



హైదరాబాద్, సెప్టెంబర్ 12, బీఆర్ఎస్ పార్టీ నేతలపై సంచలన ఆరోపణలు చేసి ఆ పార్టీలో తుపాన్ సృష్టించారు. కల్వకుంట్ల కవిత. స్వయంగా పార్టీ అధినేత కేసీఆర్ కూతురు.. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఈఆర్ సోదరి. కానీ, పార్టీలో తన గుర్తింపు కోసం కొన్నాళ్లుగా సంచలన వ్యాఖ్యలు చేస్తూ.. పార్టీని దెబ్బతీసేలా మాట్లాడుతూ వచ్చారు. ఇటీవలే బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు, సంతోష్‌కుమార్‌పై అవినీతి ఆరోపణలు చేశారు. దీంతో అధిష్టానం కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఇప్పుడు కవిత మరో సంచలన నిర్ణయం తీసుకుని బీఆర్ఎస్ కంట్లో నలుసులా మారారు. బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్, ఆ తర్వాత పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన కవిత, ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. తన సామాజిక, సాంస్కృతిక సంస్థ అయిన తెలంగాణ జాగృతిని రాజకీయ పార్టీగా మార్చే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. కొత్త పార్టీ స్థాపన ద్వారా తెలంగాణ రాజకీయాల్లో తన సొంత గుర్తింపును నెలకొల్పాలని కవిత భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు ఆమెకు ఒక కీలక వేదికగా మారనున్నాయి.బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల మధ్య త్రిముఖ పోటీ నడుస్తుండగా, కవిత ఎంట్రీ రాజకీయ సమీకరణాలను మార్చే అవకాశం ఉంది. కవిత స్వతంత్రంగా లేదా కొత్త పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగితే, బీఆర్ఎస్ ఓటు బ్యాంకులో చీలిక తప్పదని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ ఎన్నికలు హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ఆధిపత్యాన్ని సవాల్ చేసే అవకాశంగా కాంగ్రెస్, బీజేపీలు భావిస్తున్నాయి. కవిత జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేస్తే, ఆమె గెలిచే అవకాశాలు తక్కువైనప్పటికీ, బీఆర్ఎస్ ఓట్లను ఆకర్షించడం ద్వారా పార్టీకి నష్టం కలిగించే అవకాశం ఉంది. అయితే కవిత తన సస్పెన్షన్, పార్టీలో తనను సైడ్‌లైన్ చేసిన ఆరోపణలను ఉపయోగించి బాధితురాలిగా సానుభూతి పొందేందుకు ప్రయత్నించవచ్చు. ఈ పరిస్థితి బీఆర్ఎస్‌కు ఇబ్బందిగా మారవచ్చు. కవిత జూబ్లీహిల్స్‌లో తన ప్రభావాన్ని అంచనా వేసేందుకు సర్వేలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఈ సర్వేలు ఆమె ఓటు బ్యాంకు, స్థానిక రాజకీయ పరిస్థితులు, బీఆర్ఎస్‌పై ప్రభావితం చేసే అంశాలను తెలుసుకోవాలని చూస్తున్నారని సమాచారం. కవిత తన తెలంగాణ జాగృతి సంస్థను రాజకీయ పార్టీగా మార్చి, బహుజన రాష్ట్ర సమితి (టీబీఆర్ఎస్) వంటి పేరుతో కొత్త రాజకీయ శక్తిగా ఎదిగేందుకు ప్రణాళికలు రచిస్తున్నారని ఊహాగానాలు సాగుతున్నాయి. ఈ ఎన్నికలు ఆమె రాజకీయ భవిష్యత్తును నిర్ణయించే కీలక పరీక్షగా మారనున్నాయి. కవిత ఎంట్రీతో బీఆర్ఎస్ ఓటు బ్యాంకు బలహీనపడితే, కాంగ్రెస్, బీజేపీలకు ఈ ఉప ఎన్నిక ఒక అవకాశంగా మారవచ్చు. కాంగ్రెస్ ఈ ఎన్నికను హైదరాబాద్‌లో తమ ఆధిపత్యాన్ని పెంచుకునేందుకు ఉపయోగించుకోవాలని చూస్తోంది. నవీన్ యాదవ్, రంజిత్ రెడ్డి వంటి నాయకులు కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగే అవకాశం ఉంది. బీజేపీ కూడా సికింద్రాబాద్ లోక్‌సభ స్థానంలో భాగమైన ఈ నియోజకవర్గంలో తమ ప్రభావాన్ని పెంచుకునేందుకు ప్రయత్నిస్తోంది. కవిత పోటీ వల్ల బీఆర్ఎస్ ఓట్లు చీలితే, ఈ రెండు పార్టీలకు లాభం చేకూరే అవకాశం ఉంది.

# ధరణిలో మాయమైన కోట్లాది ఎకరాలు....

## నాలుగు జిల్లాల్లో కనిపించని లెక్కలు

హైదరాబాద్, సెప్టెంబర్ 12, కాళేశ్వరం పెద్ద స్కామని.. అందులో వేలకోట్ల అక్రమాలు జరిగాయని రేవంత్ నుంచి మొదలు పెడితే ఉత్తంకుమార్ రెడ్డి వరకు ఆరోపిస్తుంటారు. దాని తర్వాత గొర్రెలు.. ఫార్ములా ఈ రేస్ కుంభకోణాలు ఉంటాయని అంటుంటారు. వాస్తవానికి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజలు అసలు విషయాన్ని మర్చిపోతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ధరణి గురించి గులాబీ నేతలు గొప్పగా చెప్పుకున్నారు. తెలంగాణ భూ రికార్డులు మొత్తం డిజిటలైజ్ చేసామని.. వాటిని సరికొత్తగా మార్చామని వివరించారు. కానీ ఆ ధరణి పెద్ద మోసమని.. అందులోనే పెద్ద వ్యవహారం ఉందని అప్పట్లోనే ఆరోపణలు వినిపించాయి. ఇప్పటికీ కూడా ధరణి పాపాలు తెలంగాణ రైతుల ఉసురు తీసుకుంటూనే ఉన్నాయి. తాజాగా దీనికి సంబంధించి ఒక కీలక విషయం బయటకు వచ్చింది.తెలంగాణ రాష్ట్రంలో ధరణి రాక ముందుకు పట్టా భూములు 1.30 కోట్ల ఎకరాల వరకు ఉండేవి. ధరణి వచ్చిన తర్వాత ఏకంగా 25 లక్షల ఎకరాలకు పట్టా భూములు పెరిగాయి. ఫలితంగా 1.55 కోట్ల ఎకరాలకు పట్టా భూములు పెరిగిపోయాయి. ఇదే సమయంలో ప్రభుత్వ, అటవీ, దేవాదాయ, వివాదాస్పద, వక్ఫ్ భూములు మాయమయ్యాయి. ధరణిలో భూములు మాయమైన జిల్లాల జాబితాలో రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజ్ గిరి, వికారాబాద్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాలలో అత్యధికంగా భూములు మాయమైనట్టు తెలుస్తోంది. ఈ ప్రాంతాలలో భూముల ధరలు అధికంగా ఉండడంతోనే మాయమైనట్టు తెలుస్తోంది. కొన్ని జిల్లాలలో కలెక్టర్లు నోటిఫై చేయడానికి నిరాకరించిన భూములను కూడా టీజీటీఎస్ ద్వారా తమకు అనుకూలంగా మార్చుకున్నట్టు తెలుస్తోంది.గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ ను ఓ ప్రైవేట్ సంస్థ నిర్వహించింది. గత సర్కార్ పెద్దలు, చీఫ్ సెక్రటరీ నుంచి వచ్చిన ఆదేశాల మేరకే భూములలో మార్పులు చేసినట్టు తెలుస్తోంది. మరోవైపు భూముల నిర్వహణకు సంబంధించి చేసిన ఫోరెన్సిక్ ఆడిట్ కంటే ముందే టెర్రా సిస్ అనే సంస్థ ఈ వ్యవహారాన్ని అధికారులకు చెప్పింది. మార్చిన భూములకు సంబంధించిన వివరాలను ఇప్పటికే ప్రభుత్వానికి అందించింది. కాళేశ్వరం కేసును ఇప్పటికే కేంద్ర దర్యాప్తు సంస్థ చేతిలో పెట్టింది రేవంత్ ప్రభుత్వం. ఇంకా కొన్ని కేసులను కూడా కేంద్ర దర్యాప్తు సంస్థకు ఇవ్వడానికి రెడీగా ఉంది. అసలు గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన కుంభకోణాల కంటే అతి పెద్ద మాయాజాలం ధరణి. ఇన్ని వివరాలు తెలిసాయి కాబట్టి రేవంత్ ప్రభుత్వం ఇప్పటికైనా గులాబీ నేతలను బయటికి లాగుతుందా.. కటకటాల వెనక్కి పంపుతుందా.. అర్హులైన వారికి న్యాయం చేస్తుందా.. ఈ ప్రశ్నలకు కాలమే సమాధానం చెప్పాలి.

# అవసరాల మేరకు అభివృద్ధి పనులు

సికింద్రాబాద్,ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం మోండా డివిజన్ లో పర్యటించి కోటి 34 లక్షల రూపాయల వ్యయంతో మూడు చోట్ల చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ముందుగా బండిమెట్ లో 39.60 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు, జైన్ టెంపుల్ సమీపంలో 49.50 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు, రాజేశ్వరి థియేటర్ వెనుక 45 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ శంఖుస్థాపన చేశారు. ముందుగా స్థానికంగా ఉన్న పలువురు వ్యాపారులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కు శాలువాలు కప్పి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పలువురు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా విద్యుత్ స్తంభాలపై కుప్పలుగా ఉన్న కేబుల్ వైర్లు, క్రిందకు వేలాడుతున్న వైర్లతో ప్రమాదం పొంచి ఉన్నదని ఎమ్మెల్యే కు విన్నవించారు. స్పందించిన ఆయన వెంటనే కేబుల్స్ తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను గతంలో ఈ ప్రాంతంలో పర్యటించి స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రధానంగా మోండా డివిజన్ లోని బండి మెట్ ప్రాంతంలో డ్రైనేజీ, రోడ్లు దెబ్బతిని ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నట్లు గుర్తించడం జరిగిందని చెప్పారు. వారి సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో డ్రైనేజీ, స్ట్రామ్ వాటర్ లైన్ లను నిర్మించడం జరిగిందని, నేడు నూతన రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలో కోట్ల రూపాయల వ్యయంతో రోడ్ల నిర్మాణం, అభివృద్ధి, డ్రైనేజీ సమస్యల ను పరిష్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నో సంవత్సరాల నుండి పరిష్కారానికి నోచుకోని అనేక దీర్ఘకాలిక సమస్యలను బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో పరిష్కారం చూపినట్లు వివరించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. ఈ సిసి రోడ్ల నిర్మాణం పూర్తయితే 30 సంవత్సరాల వరకు లైఫ్ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆఅ డాకు నాయక్, కార్పొరేటర్ దీపికా, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, ఆఇ మహేష్, వాటర్ వర్క్స్ ఆఉ ఓ ఆశిష్, శానిటేషన్ ఆఇ వెంకటేష్, ఎలెక్ట్రికల్ ంఇ వరలక్ష్మి, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఆకుల హరికృష్ణ, నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, నాగులు, రాములు, ఓదెల సత్యనారాయణ, జయరాజ్, మహేష్ యాదవ్, మహేందర్, హన్మంతరావు తదితరులు ఉన్నారు

# వానలు, వరదలతో అన్నదాత ఘోష

అదిలాబాద్, సెప్టెంబర్ 12, నిర్మల్ జిల్లాలో గత నెల 27 నుంచి కురిసిన వర్షాలు అన్నదాతలకు తీవ్ర నష్టాన్ని కలిగించాయి. వాన కాలంలో సాగుచేసిన పంటలకు భారీ వర్షాల వల్ల వాగులు గొర్రెలు చెరువు లు నదులు ఉప్పొంగి ప్రవహించడంతో వరదదాటికి పంటలు నీట మునగడమే కాకుండా కొట్టుకపోయాయి. నిర్మల్ జిల్లాలో 79 వ్యవసాయ కష్టాల పరిధిలో వర్షాలు వరదల వల్ల20, 000 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు అధికారులు వంచన వేస్తున్నారు.జిల్లాలోని కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టు స్వర్ణ వాగు ప్రాజెక్ట్ గడ్డన్న శుద్ధ వాగు తో పాటు గోదావరి పరివాహక ప్రాంతమైన బాసర లోకేశ్వరం దిల్వార్పూర్ సొన్ లక్ష్మణ చందా ఖానాపూర్ కడెం దస్తురాబాద్ మండలాల్లో పత్తి సోయా మొక్కజొన్న వరి పసుపు తదితర పంటలు మూడు రోజులపాటు నీటిలోనే ఉండడంవల్ల అధిక నీటితో కూలిపోయినట్టు రైతులు పేర్కొంటున్నారు. దీనికి తోడు సారంగాపూర్ నర్సాపూర్ కుబీర్ కుంటాల తదితర మండలాలు చెరువు అలుగులు వాగుల వల్ల వరదల్లో తీవ్ర నష్టం జరిగినట్టు రైతులు పేర్కొంటున్నారు. నిర్మల్ జిల్లాలో కురిసిన భారీ వర్షాల వల్ల రైతులు సాగు చేసుకున్నాం పంటలు నష్టపోవడంతో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంటను సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందించినట్టు తెలిపారు. జిల్లాలోని 79 వ్యవసాయ క్లస్టర్లలో ఏఈవోలు ఆయా కష్టాల పరిధిలో భారీ వర్షాలు వరదల వల్ల దెబ్బతిన్న వివిధ పంటలను సర్వే నెంబరు ఫోటో రైతు పేరు పంట నష్టం ఎకరాలు తదిత వివరాలను నమోదు చేసుకొని ఆన్లైన్ చేశారు.జిల్లాలో మొత్తం 12,804 రైతులు 19530 ఎకరాల్లో వివిధ పంటలు నష్టపోయినట్టు తెలిపారు. ఇందులో వరి పంట 59 82 ఎకరాలు పత్తి 38:40 సోయా 62 86 మొక్కజొన్న 18 85 పసుపు 10 62 ఆయిల్ సీడ్ పంట 326 ఎకరాలు నష్టపోగా మిగతాది పప్పు దినుసులు పంటలు కూరగాయ పంటలు నష్టపోయినట్లు అధికారులు సర్వే నిర్వహించారు.వాన కాలంలో పంటలు సాగు చేసుకునేందుకు దుక్కులు దునడాన్ని మొదలుకొని విత్తనాలు వేయడం కలుపు తీయడం ఎరువులు వేయడం కూలీల ఖర్చులు పిచికారి మందులతో ఎకరానికి 10,000 వరకు ఖర్చు వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే అధిక వర్షాలు ఆపై వరదలు పంటలను నీటిలో ముంచడంతో పంట పొలాల్లో నీరు నిలిచిపోవడం వల్ల కూలిపోయి పంట చేతికి వచ్చే అవకాశాలు లేదని ఆయా గ్రామాల రైతులు కన్నీటి పర్యవంతమవుతున్నారు.మరో నెలరోజులు కడితే పంటలు చేతికొచ్చి దశలో తాము పంట కోల్పోలువలసి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు వ్యవసాయ పంట భూములు కోతలు ఏర్పడి ఇసుక మేటలు కూడా వేయడంతో వాటిని తొలగించాలంటే వేలాది రూపాయల ఖర్చు పెట్టుకోవాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు మాత్రం సర్వే చేసి పంట నష్టం వివరాలను జిల్లా వ్యవసాయ శాఖ ద్వారా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన పరిహారంపై ఇంకా స్పష్టత రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారుఇటీవల కురిసిన భారీ వర్షాలు వరదల నేపథ్యంలో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటేనే మేలు జరుగుతుందని రైతులు పేర్కొంటున్నారు. జిల్లాలో భారీ వర్షాలు వరదల వల్ల నష్టపోయిన పంటలను జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు స్థానిక ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి వేడుమ బుజ్జి పటేల్ రామారావు పటేల్ క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు జరిగిన నష్టం పై విచారం వ్యక్తం చేశారు.ప్రభుత్వం పరిహారాన్ని ఎకరానికి 25 వేలు చెల్లించాలని బిజెపి ఎమ్మెల్యేలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుండగా అధికార పార్టీ మంత్రి మాత్రం ప్రభుత్వం ఆదుకుంటుంది అని చెప్పారు తప్ప ఎకరానికి ఇంత డబ్బులు ఇస్తామని ఎక్కడ స్పష్టం చేయకపోవడంపై రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పంటలు నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకునేలా నష్టపరిహారాన్ని ప్రకటించి రెండు పంట పెట్టుబడికి బ్యాంకు రుణాలు అందించాలని జిల్లా రైతులు కోరుతున్నారు

# భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఓ అధికారి వింత నిర్వాకం

**పదోన్నతి కోసం కమిషనర్ ఆఫీస్ ఉద్యోగికి లంచం చూపిన భద్రాచలం ఆలయ ఏఈఓ భవాని రామకృష్ణ**

**కమిషనర్ ఆఫీస్ ఉద్యోగికి పదోన్నతి కోసం 20 వేలు నగదు బదిలీ చేసిన ఏఈఓ భవాని రామకృష్ణ**

**ఫోన్ పే ద్వారా పంపిన ఆ డబ్బును వెనక్కి పంపిన కమిషన్ ఆఫీస్ ఉద్యోగి**

**నగదు పొందిన ఉద్యోగి కమిషనరేట్ లో ఫిర్యాదు చేయడంతో సీన్ రివర్స్**

**ఏఈఓ భవాని రామకృష్ణ మీద ఎంక్వయిరీకి ఆదేశించిన కమిషనర్**

**ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన**

.భద్రాద్రి,కొత్తగూడెం జిల్లా భద్రాచలం దేవస్థానంలో ఓ అధికారి తన ప్రమోషన్ కోసం ఆ శాఖలోని ఉన్నతాధికారికి ఫోన్ పే ద్వారా లంచం ఇవ్వగా ఆ అధికారి తన నిజాయితీ ప్రదర్శిస్తూ లంచానికి ఆశపడకుండా వృత్తి ధర్మాన్ని నిలబెట్టుకుని ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి పలువురికి ఆదర్శంగా నిలిచాడు పై అధికారి.వాయిస్.. 1.భద్రాచలం శ్రీ సీతారామన్న చంద్ర స్వామి వారి దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న ఒక అధికారి పదోన్నతి కోసం ముడుపులు ఆశ చూపిన అంశం వెలుగులోకి వచ్చింది..అయితే దేవాదాయ శాఖ కమిషన్ ఆఫీసులో విధులు నిర్వహిస్తున్న ఆ అధికారి ముడుపులు స్వీకరించకుండా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం విశేషం. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ విచారణ ముందుకు సాగలేదు తోటి ఉద్యోగిని ప్రలోభాలకు గురిచేయాలని ప్రయత్నించిన సదరు అవినీతి ఉద్యోగిపై చర్యలు చేపట్టలేదు. వాయిస్..2.దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధిగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న ఏఈఓ భవాని రామకృష్ణ పదోన్నతి కోసం అడ్డదారి తొక్కలని ప్రయత్నించాడు అంధుకు కమిషనర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఓ ఉద్యోగికి లంచం ఆశ చూపించాడు.. కొంత మొత్తాన్ని సైతం ఫోన్పే ద్వారా చెల్లించడం జరిగింది. అయితే కమిషనర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారి ఆ లంచాన్ని తిరస్కరించి తిరిగి వెనక్కి పంపి ఏఈఓ భవాని రామకృష్ణపై వెంటనే దేవాదాయ శాఖ కమిషనర్ ఫిర్యాదు చేశారు. దీంతో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ వెంటనే విచారణ జరిపి సదరు ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.కానీ ఆ ఆదేశాలను అమలు చేయకుండా మూడు నెలల క్రితం జరిగిన ఈ ఘటనపై అప్పటి భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవోగా విధులు నిర్వహిస్తున్న అధికారి ఎటువంటి విచారణ జరిపించలేదు.

# తురకపాలెం మరణాలపై కొనసాగుతున్న మిస్టరీ

గుంటూరు, సెప్టెంబర్ 12,గుంటూరు జిల్లా తురకపాలెంలో వరుస మరణాలు సంచలనంగా మారాయి. అధికారులను పరుగులు పెట్టించిన ఘటను అసలు కారణం ఏంటనేది ఇంత వరకు వెలుగులోకి రాలేదు. ఎన్ని రకాల పరీక్షలు చేస్తున్నా ప్రయోజనం లేదు. దీంతో స్థానికంగా ఉన్న ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఢిల్లీ నుంచి వచ్చిన జాతీయ వ్యాధి నియంత్రణ బృందం అక్కడ మరికొన్ని పరీక్షలు చేస్తోంది. అసలు విషయం గుర్తించే పనిలో ఉంది. ఓవైపు వైద్య పరీక్షలు కొసాగిస్తూనే మరోవైపు ఇతర కారణాలపై అధికారులు ఆరా తీశారు. ఈ క్రమంలోనే కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో ఈ మిసరీ మరణాల కేసు మరో మలుపు తిరిగేటట్టు కనిపిస్తోంది. ఆర్ఎంపీ వైద్యుడి నిర్లక్ష వైద్యం కారణంగానే ఇదంతా జరిగిందనే అనుమానాన్ని అధికారులు వ్యక్తం చేస్తున్నారు. కాలం చెల్లిన సెలైన్ వాడకం, మితి మీరిన డోస్‌లో మందులు ఇవ్వడంతో ఇలాంటి పరిస్థితి వచ్చిందా అన్న కోణంలో దర్యాప్తు ప్రారంభించారు.తురకపాలెంలో జ్వరం వచ్చిన తర్వాత చాలా మంది బాధితులు అనుమానిత ఆర్ఎంపీ వద్దే చికిత్స చేయించుకున్నారని తెలుస్తోంది. వారికి చికిత్స చేసే క్రమంలో కాలం చెల్లిన సెలైన్‌తోపాటు, మోతాదుకు మించిన యాంటీబయాటిక్స్ వాడినట్టు అధికారులు గుర్తించారు. ఈ చర్యల వల్ల బాధితులకు జ్వరాలు తగ్గకపోవడంతోపాటు ప్రాణాంతకంగా మారినట్టు భావిస్తున్నారు. పరిస్థితి చేయి దాటిపోయిన తర్వాత వాళ్లంతా వేర్వేరు ఆసుపత్రులను ఆశ్రయించారని తెలుస్తోంది.కుటుంబ సభ్యులు, గ్రామస్థులతో మాట్లాడిన తర్వాత అధికారులు ఆర్ఎంపీ వైద్యంపై క్లారిటీకి వచ్చారు. దీంతో ఆర్ఎంపీ నిర్వహిస్తున్న క్లినిక్‌లో జిల్లా వైద్యాధికారులు తనిఖీలు చేపట్టారు. ఈక్రమంలో యాంటీబయోటిక్ మందులు గుర్తించారు. అనంతరం క్లినిక్‌ను సీజ్ చేశారు. ప్రస్తుతం అధికారుల అదుపులోనే ఆర్ఎంపీ ఉన్నారు. చేసిన వైద్యంపై ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి వైద్యం ఎవరు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు భయానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయిన తురకపాలెంలో గ్రామంలోని ఓ ఆర్ఎంపీ నడుపుతోన్న క్లినిక్‌ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయలక్ష్మి సీజ్ చేశారు. మృతుల్లో కొందరు ఆర్ఎంపీ వద్దే తొలుత చికిత్స పొందినట్లు గుర్తించారు. అధిక మోతాదులో యాంటీబయాటిక్స్‌ను బాధితులకు ఆర్ఎంపీ ఇచ్చినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. అంతేకాదు, ఎక్కువగా సెలైన్ల వాడకం కూడా ఇన్‌ఫెక్షన్‌కు కారణమని భావిస్తున్న అధికారులు.. ఆర్ఎంపీ క్లినిక్‌ను సీజ్ చేసినట్టు వెల్లడించారు. అయితే, ఈ స్థానికులు మాత్రం ఆ ఆర్ఎంపీ వైద్యంపై విశ్వాసం వ్యక్తం చేయడం గమనార్హం. గత పదేళ్లుగా అతడు తమకు వైద్యం చేస్తున్నాడని, ఎప్పుడూ ఏం కాలేదని చెబుతున్నారు. తమ పిల్లలకు జ్వరం వచ్చినా ఆయన దగ్గరకే వెళ్తామని, చుట్టుపక్కల పది గ్రామాల్లో అతడు వైద్యం చేస్తున్నాడని అంటున్నారు.దాదాపు మూడు వేల జనాభా ఉన్న పల్నాడు జిల్లా తురకపాలెం గ్రామంలో గత ఐదు నెలల్లోనే 28 మంది చనిపోయినట్టు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఇటీవల వెల్లడించారు.

జులై, ఆగస్టులోనే 20 మంది వరకు మరణించారు. పలువురు అతి ప్రమాదకరమైన 'మెలియాయిడోసిస్' అనే ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్నట్టు తెలుస్తోంది. గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న ఆరుగురిలో ఒకరికి 'మెలియాయిడోసిస్' పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. కానీ, మెలిన్ అనే బ్యాక్టీరియా వల్లే ఈ మరణాలు చోటుచేసుకుంటున్నాయని అధికారులు చెబుతున్నారు. గ్రామంలో వైద్య శిబిరం కొనసాగుతుండగా.. గ్రామస్థులకు స్వయంగా ప్రభుత్వమే ఆహారం, తాగునీరు అందజేస్తోంది. అటు, పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టారు. వీధులు, పరిసరాలతో పాటు 68 నీటి ట్యాంకులను శుభ్రపరిచారు.మరోవైపు, తురకపాలెంలో పరిస్థితి అదుపులోకి వచ్చిందని జీజీహెచ్ వైద్యులు తెలిపారు. మెలియాయిడోసిస్ లక్షణాలతో ఆసుపత్రి చేరిన ఇద్దరు కోలుకోవటంతో వారిని డిశ్చార్జ్ చేశామని చెప్పారు. మరికొందరు అనుమానితుల నివేదికలు రావాల్సి ఉందని పేర్కొన్నారు. అటు, ఎన్‌సీడీఏ ఆధ్వర్యంలోని వైద్య నిపుణుల బృందం కూడా గ్రామంలో పర్యటించి, గ్రామస్థులు ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసింది.

# అమరావతి ఓఆర్ఆర్ అడుగులు

అమరావతి, సెప్టెంబర్ 12, అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి దాదాపు రూ.25 వేల కోట్ల వ్యయం అవుతుందని అంచనా. 190 కిలోమీటర్ల మేర ఆరు వరుసలుగా ఈ రహదారి ఉ ఒడనుంది. దీనికి ఇరువైపులా సర్వీస్ రోడ్లు కూడా నిర్మించనున్నారు. ఈ ప్రతిపాదనలను కేంద్రానికి పంపగా, త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తయితే రాజధాని అమరావతి ప్రాంతంలో రవాణా సౌకర్యాలు మెరుగుప డతాయని భావిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు ప్రాజెక్టుకు సంబంధించి కీలక అప్డేట్ వచ్చింది. ఓఆర్ఆర్‌కు దాదాపు రూ.25 వేల కోట్ల ఖర్చు అవుతుందని అంచనా వేశారు. ఈ ప్రాజెక్టు 190 కిలోమీటర్ల మేర ఆరు వరుసలుగా ఉంటుంది. ఓఆర్ఆర్‌కు ఇరువైపులా రెండు వరుసల సర్వీస్ రోడ్లు కూడా ఉంటాయి. మొత్తం పది వరుసల నిర్మాణానికి ఈ అంచనాలు రూపొందించారు. ఈ ప్రతిపాదనలను అధికారులు కేంద్రానికి పంపారు. గతంలో ఈ ప్రాజెక్టుకు 70 మీటర్ల వెడల్పుతో భూమిని సేకరించారు. అప్పుడు దీని నిర్మాణానికి రూ.16,310 కోట్లు అవుతుందని అంచనా వేశారు. ఇప్పుడు 140 మీటర్ల వెడల్పుతో భూమిని సేకరించాల్సి ఉంది. ఇప్పుడు ప్రాజెక్టు వ్యయం రూ.25 వేల కోట్లకు చేరుతుందని అధికారులు చెబుతున్నారు. భవిష్యత్తులో భూసేకరణ భారం కాకుండా ఉ ఒడేందుకు ఆయన కేంద్రంపై ఒత్తిడి తెచ్చారు.ఈ ప్రతిపాదనలను కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ లోని ప్రాజెక్ట్ అప్రైజల్ టెక్నికల్ స్క్రూటినీ కమిటీకి పంపారు. మోర్త్ ఆమోదం తెలిపితే ఆ ఫైల్(ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య అప్రైజల్ కమిటీ) దగ్గరకు వెళుతుంది. ఆ తర్వాత సెంట్రల్ కేబినెట్ కమిటీ ఆఫ్ ఎకనమిక్ ఎఫైర్స్ ఈ ప్రాజెక్టు బడ్జెట్‌కు ఆమోదం తెలుపుతుంది. ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేస్తే అమరావతి ప్రాంతంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని భావిస్తున్నారు. వాస్తవానికి ఓఆర్ఆర్ నిర్మాణానికి మోర్త్ ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ మొదట 70 మీటర్ల వెడల్పుతో అనుమతి ఇచ్చింది. దీనికి సివిల్ పనుల కోసం రూ.12,995 కోట్లు అవుతుందని అంచనా వేశారు. అలాగే 1,702 హెక్టార్ల భూమిని సేకరించేందుకు రూ.2,665 కోట్లు, 124 హెక్టార్ల అటవీ భూమికి రూ.150 కోట్లు, పర్యావరణ అనుమతులకు రూ.200 కోట్లు, ఇతర ఖర్చుల కోసం రూ.300 కోట్లు కేటాయించారు. మొత్తంగా రూ.16,310 కోట్లకు ఆమోదం తెలిపారు. రింగ్ రోడ్డు లోపలి వైపు మాత్రమే సర్వీస్ రోడ్డు నిర్మించాలని కమిటీ పేర్కొంది.ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించి భవిష్యత్తులో ఓఆర్ఆర్‌ను విస్తరించాల్సి వస్తే భూసేకరణ ఖర్చు పెరుగుతుందన్నారు. అందుకే ఇప్పుడే 150 మీటర్ల వెడల్పుతో భూసేకరణ చేయాలని కేంద్రాన్ని కోరారు. రింగ్ రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు ఉండాలని కేంద్రానికి లేఖ రాశారు. ఈ విషయంపై కేంద్ర మంత్రి గడ్కరీతో చంద్రబాబు స్వయంగా మాట్లాడారు. సీఎం చంద్రబాబు విజ్ఞప్తికి గడ్కరీ సానుకూలంగా స్పందించారు. 140 మీటర్ల వెడల్పుతో భూసేకరణకు, ఓఆర్ఆర్‌కు ఇరువైపులా సర్వీస్ రోడ్ల నిర్మాణానికి ఆయన అంగీకరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 140 మీటర్ల వెడల్పుతో ఓఆర్ఆర్ ప్రాజెక్టుకు అనుమతి లభించింది.రాష్ట్ర ప్రభుత్వం కూడా తనవంతుగా సహకారంగా నిర్మాణంలో ఉపయోగించే వస్తువులపై జీఎస్టీ 9 శాతం మినహాయించింది. మట్టి, కంకర, గ్రావెల్ వంటి వాటిపై సీనరేజ్ ఫీజును పూర్తిగా రద్దు చేశారు. ప్రభుత్వం దాదాపు రూ.2 వేల కోట్లు భరించనుంది. ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.25 వేల కోట్లకు చేరగా.. అందులో భూసేకరణకు రూ.5,600 కోట్లు అవుతుంది.. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.వెయ్యి కోట్లు భరిస్తుంది.అమరాతి ఔటర్ రింగ్ రోడ్డు ప్రాజెక్టుకు భూసేకరణకు సంబంధించి ఏ భూములు కావాలో గుంటూరు, పల్నాడు, ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు జిల్లా కలెక్టర్లకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు వివరాలు అందజేశారు. ఆ ప్రతిపాదనల్ని పరిశీలించి కలెక్టర్లు ఆమోదం తెలపాల్సి ఉంటుంది. కొన్ని జిల్లాల నుంచి ఇప్పటికే వివరాలు అందజేయగా.. మరికొన్ని జిల్లాలవారు అందజేయాల్సి ఉంది.. మరో రెండు వారాల్లో వివరాలు వస్తాయంటున్నారు.

# కనిగిరికి ట్రైన్...

ఒంగోలు, సెప్టెంబర్ 12, ఏపీలోని ఆ ప్రాంత ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరింది.. అక్కడ కొత్త రైల్వే స్టేషన్ సిద్ధమైంది, తొలిసారి రైలు పరుగులు తీసింది. మొదటిసారిగా వచ్చిన రైలుకు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు.. మరో మూడు నెలల్లో పూర్తిస్థాయిలో రైళ్లు తిరుగతాయనే ఆనందంలో ఉన్నారు. ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంలో ప్రజలకు నడికుడి – శ్రీకాళహస్తి రైల్వే లైన్ రైలు మార్గం ఎన్నో ఏళ్ల కలగా మిగిలింది.. అయితే ఎట్టకేలకు ఆ మార్గంలో పనులు వేగవంతం కావడంతో రైలు కూతలు వినిపిస్తున్నాయి. కనిగిరి వరకు రైలు పట్టాలు, స్టేషన్ల నిర్మాణ పనులు ముగింపు దశకు వచ్చాయి.తాజాగా ఛత్తీస్‌ఘడ్‌లోని బిలాస్‌పూర్ నుంచి ఓ గూడ్స్ రైలు కనిగిరి సమీపంలోని యడవల్లికి చేరుకుంది. నడికుడి – శ్రీకాళహస్తి రైల్వే లైన్ పనుల కోసం ఈ రైలు వచ్చింది. దీంతో స్థానిక ప్రజలు ఆనందంలో ఉన్నారు.. ఆ రైలుకు స్వాగతం పలికారు. ఈ రైలు బిలాస్‌పూర్ నుంచి 30 పెట్టెలతో వచ్చింది. నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైన్‌కు కావలసిన ట్రాక్‌లు, ఇతర సామాగ్రిని ఈ రైలులో తీసుకొచ్చారు. ఈ రైలు మార్గంలో భూసేకరణ సమస్యలు తీరడం, క్వారీ సమస్య పరిష్కారం కావడంతో రైలు మార్గం త్వరలో అందుబాటులోకి రానుంది. నడికుడి – శ్రీకాళహస్తి రైల్వే లైన్‌లో స్థల సేకరణకు సంబంధించిన పరిహారం రూ.7 కోట్లు చెల్లించడంతో సమస్యలు పరిష్కారం అయయ్యాయి. రైల్వే లైన్ పనులు ఊపందుకున్నాయి. ఈ ఏడాది డిసెంబర్ మొదటి వారంలో కనిగిరికి రైళు వస్తాయని తహసీల్దార్ రవిశంకర్ అంటున్నారు. దీంతో కనిగిరి ప్రజల చిరకాల కోరిక నెరవేరనుంది.కనిగిరి దగ్గరలోని శంకవరం దగ్గర ఈ రైలు మార్గంపై క్వారీ నిర్వాహకులు అభ్యంతరం తెలిపారు. ఈ క్రమంలో వంతెన నిర్మాణం ఆగిపోయింది. దీంతో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ఆర్డీవో జి.కేశవర్ధన్‌రెడ్డి క్వారీల నిర్వాహకులతో చర్చలు జరిపారు, వారితో సమస్యలపై మాట్లాడారు. సమస్యను పరిష్కరించడంతో వంతెన నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయాయి. యడవల్లి, పోలవరం రైలు నిలయాలతో పాటు వంతెనల నిర్మాణాలు పూర్తయ్యాయి. ఈ ఏడాది డిసెంబరు నాటికి కనిగిరికి రైళ్లు వస్తాయని రైల్వేశాఖ అధికారులు కూడా చెబుతున్నారు.జిల్లాలోని దర్శి, పొదిలి వరకు రైల్వే మార్గం పనులు దాదాపుగా పూర్తయ్యాయి.. ఇప్పటికే ట్రయల్ రన్ కూడా నిర్వహించారు. మిగిలిన పనుల్ని కూడా ఈ ఒకటి, రెండు నెలల్లో పూర్తి చేస్తామంటున్నారు అధికారులు. కనిగిరి వైపు పనులు జరుగుతున్నాయి.. యడవల్లి రైల్వే స్టేషన్‌కు సంబంధించిన పనులు ముగింపు దశకు వచ్చాయి. ఈ రైలు మార్గంలో నడికుడి నుంచి కనిగిరి వరకు దాదాపు 145 కిలో మీటర్ల మేర రైల్వే ట్రాక్ నిర్మాణ పనులు కూడా చివరి దశకు చేరుకున్నాయి. యడవల్లి రైల్వే స్టేషన్‌లో టికెట్ కౌంటర్, అధికారుల గెస్ట్ హౌస్‌లు, సిగ్నల్ కార్యాలయం, ప్రయాణికులు కూర్చోడానికి బల్లలు, తాగునీటితో వంటి వసతుల పనులు జరుగుతున్నాయి. అటు పామూరు మండలం రావిగుంటపల్లి వరకు ట్రాక్ సిద్ధమైందని చెబుతున్నారు

# వీడిన శ్రీవారి పింక్ డైమండ్ మిస్టరీ



తిరుమల, సెప్టెంబర్ 12,తిరుమల శ్రీవారి పింక్ డైమండ్ మిస్టరీ వీడింది. అసలు నిజం వెలుగులోకి వచ్చింది. అది అసలు పింక్ డైమండ్ కాదు కెంపు... 1945లో మైసూరు మహారాజు శ్రీవారికి బహూకరించారు1945 జనవరి 9న మైసూరు మహారాజు జయచామరాజేంద్ర వడియార్ తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చి, తాను బాల్యంలో ధరించిన హారాన్ని స్వామికి సమర్పించారు. ఈ హారంలో ఉన్నది పింక్ డైమండ్ కాదని, కెంపు (రూబీ) అని ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధ్యయనంలో వెల్లడైంది. మైసూరు ప్యాలెస్ రికార్డుల ప్రకారం, ఈ హారంలో కెంపులు, ఇతర రత్నాలు మాత్రమే ఉన్నాయి, పింక్ డైమండ్ గురించి ఎలాంటి ప్రస్తావన లేదు. ఈ సర్వే వెల్లడించిన విషయాలతో పింక్ డైమండ్ కథ కంచికి చేరినట్టైంది. గతంలో రాజకీయ విమర్శలతో పింక్ డైమండ్ వ్యవహారం భారీగా చర్చకు తావిచ్చింది. ప్రభుత్వాన్ని, తిరుమల తిరుపతి దేవస్థానాన్ని ఇబ్బందుల్లోకి నెట్టేసేలా అప్పట్లో వైసీపీ చేసిన ప్రచారం అసత్యం అని తేల్చి చెప్పేలా కొన్ని ఆధారాలను బయపెట్టారు ఆర్కియాలజీ డైరెక్టర్ మునిరత్నం. తిరుమల శ్రీవారికి విలువైన ఆభరణాలు సమర్పించిన రాజుల్లో మైసూరు మహారాజు జయచామరాజేంద్ర వడియార్ కూడా ఉన్నారు1945 జనవరి 9న తిరుమల శ్రీవారి దర్శనం కోసం తిరుమలకు వచ్చారు. ఈ పర్యటనకు సంబంధించి మైసూర్ ప్యాలెస్ నుంచి 1944 డిసెంబరు 29న రామయ్య అనే ప్యాలెస్ అధికారి ఐఆ కమిషనర్‌కు లేఖ రాసినట్టు ఆధారాలున్నాయి. రైలు ద్వారా 1945 జనవరి 9న ఉదయం 8 గంటలకు రేణిగుంటకు చేరుకున్న రాజావారు తిరుపతి, శ్రీకాళహస్తి రాకపోకలకు 2 కార్లు ఏర్పాటు చేసేందుకు సహకరించాలంటూ ఆ లేఖలో ఉంది. టూర్ షెడ్యూల్ కాపీని కూడా పంపించారు. ఈ పర్యటనకు వచ్చినప్పుడే మహారాజు శ్రీవారికి హారాన్ని సమర్పించారు. అప్పటి నుంచి ఆ హారాన్ని విశేష ఉత్సవాల సమయంలో ఉత్సవమూర్తులకు అలంకరిస్తోంది టీటీడీ. ఇందులో భాగంగా 2001 అక్టోబరు 21న జరిగిన గరుడ సేవలో మలయప్పస్వామికి అలంకరించిన ఆహారం..కెంపు విరిగిపోయింది. భక్తులు విసిరిన నాణేలు తగిలి ఇలా జరిగిందని ఆ విషయాన్ని తిరువాభరణం రిజిస్టర్ లో నమోదు చేశారు. అయితే మైసూర్ మహారాజు సమర్పించిన హారంలో ఉన్నది కెంపు కాదు పింక్ డైమండ్ అని.. దాన్ని అపహరించి జెనీవాలో జరిగిన వేలంలో విక్రయించారని 2018లో తిరుమల ఆలయ ప్రధాన అర్చకుడు రమణదీక్షితుల వ్యాఖ్యలు పెద్ద దుమారం రేపాయ్. ఆ ఆరోపణల్లో వాస్తవం లేదంటూ జగన్నాథరావు కమిటీ ఇచ్చిన నివేదికలో పగిలిన కెంపు ముక్కలు పేష్కార్ ఆధీనంలో ఉన్నాయని స్పష్టంగా వివరణ ఇచ్చారు. అయినప్పటికీ స్వామికి కొన్నేళ్లుగా కైంకర్యాలు నిర్వహిస్తున్న రమణ దీక్షితులు ఈ మాట చెప్పడంతో భక్తులు సందేహంలో పడ్డారు. శ్రీకృష్ణ దేవరాయలు ఇచ్చిన ఆభరణాల్లో కొన్ని మాయమయ్యాయనే ఆరోపణలు రావడంతో 2009 సెప్టెంబరులో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జగన్నాధరావు నేతృత్వంలో ఓ కమిటీ, 2010లో జస్టిస్ వాద్వా నేతృత్యంలో మరో కమిటీ వేశారు. ఆభరణాలన్నీ సక్రమంగానే ఉన్నాయని తేలింది. జగన్నాథరావు కమిటీ కూడా 1952 నుంచి ఉన్న రికార్డుల ప్రకారం ఆభరణాలన్నీ పదిలంగా ఉన్నాయని నివేదికలో పేర్కొంది. 2001బ్రహోత్సవాల సమయంలో పగిలిన కెంపు స్థానంలో వెంటనే ఓ పగడం తిరిగి అమర్చినట్టు కమిటీ వివరించింది. మైసూరు మహారాజు సమర్పించిన హారంలో పింక్ డైమండ్ లేదనే విషయాన్ని తేల్చి చెప్పారు మైసూరులోని ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ మునిరత్నం రెడ్డి. మైసూరు మహారాణి ప్రమోద దేవిని కలవడంతో పాటూ ప్యాలెస్ లో రికార్డులు పరిశీలించగా ఈ విషయాలు వెలుగుచూశాయ్. దీంతో గతంలో చేసిన విమర్శలు అవాస్తవాలే అని తేలింది.

# లిక్కర్ కేసులో కొత్త మలుపులు

విశాఖపట్టణం, సెప్టెంబర్ 12, ఏపీలో మద్యం కుంభకోణం కేసు మలుపులు తిరుగుతోంది. ఈ కేసులో ఒకవైపు విచారణ.. ప్రత్యేక దర్యాప్తు బృందం తనిఖీలు.. మరోవైపు నిందితుల అరెస్టు.. కోర్టు బెయిళ్లు కొనసాగుతున్నాయి. తాజాగా జగన్మోహన్ రెడ్డి సన్నిహితుడు నర్రెడ్డి సునీల్ రెడ్డికి సంబంధించిన కార్యాలయాల్లో ఏకకాలంలో ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు తనిఖీలు చేపడుతున్నారు. హైదరాబాద్ తో పాటు విశాఖలోని 11 కార్యాలయాల్లో సోదాలు జరుపుతున్నారు. మద్యం కుంభకోణం కేసులో సునీల్ రెడ్డి సైతం ఉన్నారు. హైదరాబాద్లోని బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 3 స్నేహ హౌస్ లో, సాగర్ సొసైటీలో, ఖైరతాబాద్ కమలాపురి కాలనీలో, విశాఖలోని వాల్తేరు రోడ్డులో ఉన్న కార్యాలయాల్లో సిట్ అధికారుల తనిఖీలు ముమ్మరంగా సాగుతున్నాయి. అక్కడ ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులకు కొన్ని ఆధారాలు పట్టుబడినట్లు సమాచారం.మద్యం కుంభకోణం కేసులో పట్టు బిగిస్తోంది ప్రత్యేక దర్యాప్తు బృందం. కానీ ఈ కేసులో అరెస్ట్ అయిన మాజీ ఐఏఎస్ అధికారి ధనంజయ రెడ్డి, అప్పటి జగన్ ఓ ఎస్ డి కృష్ణమోహన్ రెడ్డి, గోవిందప్ప బాలాజీలు బెయిల్ పై విడుదలయ్యారు. వారిపై ఆధారాలకు సంబంధించి చార్ట్ సీట్లో సరైనవి చూపించలేదు. దీంతో కోర్టు వారికి బెయిల్ ఇచ్చింది. అయితే మిగతా నిందితులకు సంబంధించి బెయిల్ వస్తుందని అంతా భావిస్తున్నారు. అయితే ఆ ముగ్గురు బెయిల్ విషయంలో సిట్ వ్యూహాత్మకంగా వ్యవహరించిందని తెలుస్తోంది. అదే సమయంలో ఐదు రోజుల కిందట మధ్యంతర బెయిల్ పై విడుదలయ్యారు ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి. ఉపరాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించి సమన్వయం చేసుకునేందుకుగాను ఆయన వేసిన పిటిషన్ మేరకు ఏసిబి కోర్టు బెయిల్ ఇచ్చింది. ఐదు రోజుల అనంతరం కోర్టు ఆదేశాల మేరకు రాజమండ్రి సెంట్రల్ జైల్లో సరెండర్ అయ్యారు మిధున్ రెడ్డి.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్యం కుంభకోణం కేసును చాలా తేలిగ్గా తీసుకుంది. అసలు ఇందులో ఆధారాలు లేవని చెప్పుకొచ్చింది. కానీ సిట్ దర్యాప్తు చూస్తుంటే లోతైన విచారణలా కనిపిస్తోంది. మరోవైపు నిందితులకు బెయిల్ వస్తోంది. ఇటువంటి కన్ఫ్యూజన్ వాతావరణంలో జగన్మోహన్ రెడ్డికి సన్నిహితుడిగా భావిస్తున్న సునీల్ రెడ్డి కంపెనీల్లో ఏకకాలంలో సోదాలు జరుగుతుండడం ప్రాధాన్యతను సంతరించుకుంది.ఏక కాలంలో 10 కంపెనీల్లో తనిఖీలు చేస్తుండడం సంచలనంగా మారింది. అక్కడ కీలక ఆధారాలు లభ్యమైనట్లు ప్రచారం నడుస్తోంది.



# ఏంటీ విచిత్ర వాతావరణం

కాకినాడ, సెప్టెంబర్ 12,ఏపీలోవిచిత్ర వాతావరణం కొనసాగుతోంది. ఒకవైపు ఎండలు దంచి కొడుతున్నాయి. అదే స్థాయిలో వర్షాలు కురుస్తున్నాయి. ఉక్కపోత, వేడి తీవ్రత కొనసాగుతోంది. సరిగ్గా ఇదే సమయ ంలో బంగాళాఖాతం నుంచి ఒక హెచ్చరిక వచ్చింది. ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఏపీవ్యాప్తంగా వర్షాలు పడే సూచన కనిపిస్తోంది. కొన్ని జిల్లాలకు అయితే భారీ వర్ష సూచన చేసింది వాతావరణ శాఖ. ప్రధానంగా ఉత్తర కోస్తాలో భారీ వర్షాలు పడతాయని చెబుతోంది. విశాఖ, అల్లూరి, సీతారామరాజు, అనకాపల్లి,కాకినాడలో తీవ్రత అధికంగా ఉండనుంది. ఈనెల 14 వరకు వర్షాలు ఉండబోతున్నాయని చెబుతోంది. చాలా జిల్లాలకు వర్ష సూచన ఉంది. ప్రధానంగా అల్లూరి,ఏలూరు, ఎన్టీఆర్,గుంటూరు, బాపట్ల,పల్నాడు జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. విజయనగరం, విశాఖ, అనకాపల్లి,కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలిక పాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ చెబుతోంది.ఇంకోవైపు ఎండలు దంచి కొడుతున్నాయి. పరిస్థితి చూస్తుంటే వేసవి( మాదిరిగానే ఉంది. ఉదయం 8 గంటలనుంచే భానుడు ప్రతాపం చూపుతున్నాడు. ఎండలు కాస్తుండడంతో ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలకు దాటుతున్నాయి.

# స్వస్థలాకు సేఫ్ గా ఆంధ్రులు..

ఖాట్మాండు, విజయవాడ, సెప్టెంబర్ 12, ఏపీ మంత్రి నారా లోకేష్ కృషి ఫలించింది. ఆయన చొరవతో నేపాల్ నుంచి ఏపీ వాసులు క్షేమంగా చేరుకున్నారు. నేపాల్ లో ఆందోళనలు, హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. హింసతో నేపాల్ అట్టుడుకి పోతోంది. ఈ నేపథ్యంలో నేపాల్ వెళ్లిన తెలుగు ప్రజల భద్రతపై సర్వత్రా ఆందోళన వ్యక్తం అయ్యింది. నేపాల్ వెళ్లిన బాధిత కుటుంబాలు ఆందోళనతో ఉన్నాయి. ఈ తరుణంలో నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారిని రక్షించేందుకు మంత్రి నారా లోకేష్ రంగంలోకి దిగారు. ఢిల్లీలో ఏపీ భవన్ తో పాటు నేపాల్ లో ఉన్న భారత రాయబార కార్యాలయంతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకున్నారు. నేరుగా బాధితులతో వీడియో కాల్ లో మాట్లాడుతూ తగు జాగ్రత్తలు సూచించారు. అక్కడ నుంచి స్వస్థలాలకు క్షేమంగా బయలుదేరేలా ఏర్పాట్లు చేయడంలో నరాల్లోకే సక్సెస్ అయ్యారు.కూటమి అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్న క్రమంలో 'సూపర్ సిక్స్ సూపర్ హిట్' పేరుతో అనంతపురంలో కూటమి ప్రభుత్వం విజయోత్సవ సభ నిర్వహించింది. అయితే ఆ సభకు మంత్రి నారా లోకేష్ వెళ్లలేదు. సచివాలయంలో ఏర్పాటు చేసిన వార్ రూమ్ నుంచి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ చర్యలు ఫలించి నేపాల్ లో చిక్కుకున్న తెలుగు ప్రజలు స్వదేశానికి పయనం అవుతున్నారు. నేపాల్ లో 12 ప్రాంతాల్లో 217 మంది ఏపీ వాసులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరిని ఏపీకి రప్పించేందుకు చర్యలు ప్రారంభించారు. తొలివిడతగా నేపాల్ లోని హెటౌడా నుంచి 22 మంది ఏపీ వాసులను సురక్షితంగా బీహార్ సరిహద్దు ప్రాంతాలకు తీసుకొచ్చారు. అక్కడ నుంచి ఏపీకి రప్పించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. తమను క్షేమంగా తీసుకురావడంపై ఏపీ ప్రజలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.మరోవైపు ఖాట్మండు పరిసరాల్లో ఉన్న 173 మందిని తరలించేందుకు గురువారం ఉదయం 10 గంటలకు ప్రత్యేక విమానం ఢిల్లీ నుంచి నేపాల్ వెళ్లింది. అక్కడ కర్ఫ్యూ సడలించిన వెంటనే ఏపీకి బయలుదేరనుంది. మిగతా 173 మందిని విశాఖ, విజయవాడ తరలించేలా ఏర్పాటు చేశారు. నేపాల్ లో చిక్కుకున్న వారితో మంత్రి నారా లోకేష్ వీడియో కాల్ లో మాట్లాడారు. వారికి ధైర్యం చెప్పారు.

# ఈ ఒక్కటి ప్రతిరోజూ తీసుకోండి.. మీ డయాబెటిస్ కంట్రోల్ లో ఉంచుకోండి!



బార్లీ... ధాన్యాలలో ఇది ఒకటి. బార్లీలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది . దీనిని ఆహారంగా మాత్రమే కాదు బీర్ల తయారీలోనూ, పశుగ్రాసంగాను ఉపయోగిస్తారు. బార్లీ మానవ శరీరానికి కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా సమశీతోష్ణ వాతావరణంలో పండించే ఒక ప్రధాన ధాన్యపురకం బార్లీ . దీనికి చాలా పెద్ద చరిత్ర ఉంది. యురేషియాలో పదివేల సంవత్సరాల క్రితమే దీన్ని పండించారు. మానవుడు తొలినాళ్ళల్లో సాగుచేసిన ధాన్యాలలో బార్లీ ఒకటి. బార్లీతో ఈ అనారోగ్య సమస్యలకు చెక్ బార్లీని వివిధ రకాల వంటకాలలో, ముఖ్యంగా బార్లీ నీళ్లతో గంజి, అన్నం వంటివి తయారు చేయడానికి ఉపయోగిస్తారు. బీర్, బార్లీ కాఫీ వంటివి తయారు చేయడానికి కూడా ఉపయోగిస్తారు. బార్లీలో ఎక్కువగా ఫైబర్ ఉండటం వల్ల ఇది రక్తంలో అధికంగా ఉన్న కొలెస్ట్రాల్ ను, చక్కెర స్థాయిలను తగ్గించి జీవక్రియను మెరుగుపరుస్తుంది. డయాబెటిస్ నిర్వహణలో బార్లీ చాలా ప్రముఖ స్థానం పోషిస్తుంది. బార్లీతో ఇన్సులిన్ సున్నితత్వం మెరుగు బార్లీలో బీటా-గ్లూకాన్ సమృద్ధిగా ఉంటుంది, ఇది గ్లూకోజ్ శోషణను నెమ్మదిగా చేసే ఒక రకమైన ద్రావణీయ ఫైబర్. ఇది స్థిరమైన రక్త చక్కెర స్థాయిలను నిర్వహించడంలో సహాయపడుతుంది. మన శరీరంలో బ్లడ్ షుగర్ ను గణనీయంగా నియంత్రిస్తుంది. క్రమం తప్పకుండా బార్లీ ని ఉపయోగించడం వల్ల ఇన్సులిన్ సున్నితత్వాన్ని మెరుగుపరచవచ్చుబార్లీ డయాబెటిస్ నిర్వహణపై అధ్యయనం ఇది డయాబెటిస్ నిర్వహణకు చాలా కీలకంగా ఉంటుందని భావిస్తున్న క్రమంలో దీనిపైన పరిశోధకులు అధ్యయనం చేస్తున్నారు. ప్రస్తుతం పెరుగుతున్న డయాబెటిస్ కేసులతో మళ్లీ బార్లీ గింజలకు ప్రజాదరణ పెరుగుతోంది. చాలామంది దాని ఆరోగ్య ప్రయోజనాలను గురించి తెలుసుకుని దానిని నిత్యం ఆహారంలో తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. బార్లీతో బరువుకు చెక్.. ఇంకా ప్రయోజనాలు ఇవే బార్లీ గింజల యొక్క ప్రయోజనాన్ని గురించి ప్రజలలో పెరుగుతున్న అవగాహన చాలామంది అది తమ ఆహారంలో భాగంగా చేసుకోవడానికి ప్రోత్సాహాన్ని అందిస్తుంది. బార్లీ డయాబెటిస్ ను సమర్థవంతంగా నిర్వహించాలి అనుకునే వారికి ప్రధాన ఆహారంగా కూడా మారుతుంది. ఒక డయాబెటిస్ మాత్రమే కాదు బార్లీ మన శరీరానికి కావలసిన తక్షణ శక్తిని అందించి నీరసాన్ని తగ్గిస్తుంది. బార్లీ నీటితో మన శరీరానికి చలువ చేస్తుంది. బార్లీ నీళ్లను ప్రతిరోజు ఉదయం తాగడం వల్ల బరువు తగ్గడానికి కూడా ఇది దోహదం చేస్తుంది.

# వర్షాకాలంలో విద్యుత్ తో బీ కేర్ ఫుల్.. ఈ తప్పులు చేయొద్దు..!



దేశవ్యాప్తంగా రుతుపవనాల ప్రభావంతో వర్షాలు కురుస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో సైతం విస్తారంగా వర్షాలు పడుతున్నాయి. అయితే ప్రజలు వర్షాకాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. లేదంటే విద్యుత్ ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని వివరిస్తున్నారు. వానాకాలంలో చెట్లు విరిగిపోవడం, విద్యుత్తు లైన్లు తెగిపోవడం, ఎక్కడికక్కడ నీరు పేరుకుపోవడం లాంటివి చూస్తుంటాం. ఈ నేపథ్యంలో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా విద్యుదాఘాతం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, అందరూ అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచనలు చేస్తున్నారు. ఎర్తింగ్ సరిగ్గా ఉందో లేదో ఎప్పటికప్పుడు చెకింగ్ చేయించుకోవాలని, ఇలా చేయడం వల్ల విద్యుత్ షాక్ ల నుంచి రక్షిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇంట్లోని పాత వైర్లు, స్విచ్ బోర్డులు, ప్లగ్ లకు తేమ తగిలితే షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉందని అందువల్ల వాటిని మార్పించుకోవడం ఉత్తమం అని చెబుతున్నారు. అలాగే ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డులు, ఎలక్ట్రికల్ వస్తువులను తడి చేతులతో తాగొద్దంటున్నారు. ఇక ఫ్రిడ్జ్, కంప్యూటర్, టీవీ లాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను గోడలకు దూరంగా.. నేలపై నీరు చేరని ప్రదేశంలో అమర్చుకోవాలని వివరిస్తున్నారు. అలాగే ఉతికిన బట్టలను ఇనుప తీగలపై ఆరవేయకూడదు. వాటర్ హీటర్ వాడేటప్పుడు స్విచ్ బంద్ చేసి, ప్లగ్ తీసిన తర్వాతే నీళ్లు పెట్టిన వస్తువును ముట్టుకోవాలని నిపుణులు వివరిస్తున్నారు. ప్రతి ఎలక్ట్రానిక్ వస్తువుకు ఎర్త్ తప్పనిసరిగా ఉండాలని.. కరెంట్ లైను కింద ఫోన్ లో మాట్లాడరాదని చెబుతున్నారు. తడిసిన కరెంటు స్తంభాలను, విద్యుత్తు లైన్లకు తగిలే చెట్లను ముట్టుకోకూడదని చెబుతున్నారు. పిల్లలకు విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కల్పించాలని సూచిస్తున్నారు. వర్షం వచ్చినప్పుడు తెగిపోయిన విద్యుత్తు తీగలను తాకరాదని వివరిస్తున్నారు.

# డయాబెటిస్ ఉంటే అరటి పండ్లు తినొద్దు అనేది అపోహనా!

ప్రస్తుత సమాజంలో డయాబెటిస్ పేషెంట్స్ ఎక్కువైపోయారు. డయాబెటిస్ వచ్చింది అంటే ఇది తినకూడదు అది తినకూడదు అన్న రిస్ట్రిక్షన్స్ కూడా ఎక్కువ అయిపోతాయి. మంచి పోషకాలు ఉండే ఆహారం కూడా తినకూడదు అని చెప్పే పరిస్థితి ఉంటుంది. అయితే అటువంటి ఆహారాలలో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది అరటిపండు. డయాబెటిస్ బాధితులు అరటిపండు తినొచ్చా అరటిపండులో బోలెడన్ని పోషకాలు ఉంటాయి. అవి మన శరీర ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి. అరటి పండులో ఉండే పొటాషియం, విటమిన్ బి6, విటమిన్ సి, మెగ్నీషియం, యాంటీ ఆక్సిడెంట్లు, కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్, ఫైబర్, కొవ్వు వంటి ముఖ్యమైన పోషకాలు మన శరీర ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి. అటువంటి అరటి పండ్లను డయాబెటిస్ బాధితులు తినకుండా ఉండాలని చాలామంది చెబుతూ ఉంటారు. డయాబెటిస్ బాధితులు అరటి పండు ఇలా తినొచ్చు డైటీషియన్లు చెబుతున్న దాని ప్రకారం



డయాబెటిస్ బాధితులు అరటిపండు తినకూడదు అనేది ఒక అపోహ మాత్రమే. డయాబెటిస్ బాధితులు ప్రతిరోజు అరటిపండు తినొచ్చు. అయితే అరటి పండు తినడానికి ఒక విధానం అనేది ఉంటుంది. డయాబెటిస్ బాధితులు ప్రతిరోజు ఉదయం వేళల్లో ఒక్క అరటిపండు మాత్రమే తినవచ్చు. ఇందులో సహజ చక్కెర ఎక్కువగా ఉండటం వల్ల, దానిని ప్రోటీన్ మూలంతో కలిపి తీసుకుంటే మరీ మంచిది. ఇలాంటి అరటిపండ్లు తినొద్దు ఇతర ప్రోటీన్ ఆహారాలతో కలిపి ఒక అరటిపండును తినడం వల్ల రక్తంలో షుగర్ లెవెల్స్ అసలు పెరగవు. అరటిపండు గ్లైసిమిక్ ఇండెక్స్ 51. ఇందువల్లనే అరటి పండ్లు తింటే త్వరగా షుగర్ పెరుగుతుందని చెబుతారు. అందుకే ఉదయం పూట ఒక అరటిపండును, ప్రోటీన్ ఆహారాలతో కలిపి తీసుకుంటే మంచిది. పొరపాటున కూడా బాగా పండిన అరటి పండ్లను తినకూడదు. అరటిపండు ఈ సమయాల్లో అసలే తినొద్దు అరటి పండు పైన గోధుమ రంగు మచ్చలు ఉన్న అరటి పండ్లను తింటే షుగర్ పెరుగుతుంది. అంతేకాదు అరటిపండును రాత్రి వేళల్లో అస్సలు తినకూడదు. ఉదయం పూట మాత్రమే ఒక్క అరటిపండు మాత్రమే తింటే మంచిది. అరటి పండులో ఉండే పోషకాలు మన శరీరానికి మంచి ఆరోగ్యాన్ని అందిస్తాయి. కనుక షుగర్ పేషెంట్ లు నిరభ్యంతరంగా ఒక్క అరటిపండును ప్రతిరోజు తినవచ్చు. అయితే విపరీతంగా షుగర్ లెవెల్స్ ఉంటే మాత్రం అరటిపండు తినకండి.

# అశ్వగంధ టీ తో రెట్టింపు శక్తి, ఈ సమస్యలు దూరం..!!




అశ్వగంధ. ఆయుర్వేదంలో ఒక శక్తివంతమైన మూలిక. దీనికి ఎంతో చరిత్ర ఉంది. అశ్వగంధలో ఎన్నో ఆరోగ్య పరమైన ప్రయోజనాలు ఉన్నాయి. అనేక వ్యాధులకు ఔధషంగా పనిచేస్తుంది. దీన్ని ఆయుర్వేదంలో పలు ఔషధాల తయారీలోనూ ఉపయోగిస్తారు. అశ్వగంధను రోజూ ఉపయోగిస్తే అనేక రోగాలు తగ్గిపోతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. అశ్వగంధ మనకు ఆయుర్వేద షాపుల్లో పొడి లేదా ట్యాబ్లెట్ల రూపంలో లభిస్తుంది. టీ, కాఫీలకు బదులుగా అశ్వగంధ టీ ని ఉదయం లేదా సాయంత్రం ఒక కప్పు తీసుకుంటే అనేక ప్రయోజనాలు అందుతాయి. అశ్వగంధ మనకు ఆయుర్వేద షాపుల్లో పొడి లేదా ట్యాబ్లెట్ల రూపంలో లభిస్తుంది. ట్యాబ్లెట్లను డాక్టర్ సూచన మేరకు వాడుకోవాలి. ఇక పొడిని చాలా మంది ఉపయోగిస్తారు. దీన్ని నీటిలో వేసి మరిగించి డికాషన్‌లా తయారు చేసి తాగవచ్చు. అశ్వగంధ టీని రోజూ ఒక కప్పు మోతాదులో తాగడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. ఇందులో ఉండే అడాప్టొజెనిక్ గుణాలు మన శరీరంలో కార్టిసాల్ స్థాయిలను తగ్గిస్తాయి. కార్టిసాల్ అనేది ఒత్తిడిని కలగజేసే హార్మోన్. కనుక అశ్వగంధ టీని తాగితే కార్టిసాల్ లెవల్స్ తగ్గుతాయి. దీంతో ఒత్తిడి మాయమవుతుంది. మానసిక ఆందోళన తగ్గుతుంది. మనస్సు ప్రశాంతంగా మారుతుంది. మైండ్ రిలాక్స్ అవుతుంది. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. అశ్వగంధ టీని రాత్రి పూట సేవిస్తుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. దీంతో పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్ర చక్కగా పడుతుంది. అశ్వగంధలో ఇమ్యునో మాడ్యులేటింగ్ గుణాలు ఉంటాయి. అందువల్ల రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. తెల్ల రక్త కణాలు అధికంగా ఉత్పత్తి అవుతాయి. ఇవి ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తాయి. ఏకాగ్రతను మెరుగు పరుస్తుంది. మెదడు చురుగ్గా పనిచేసేలా చేస్తుంది. మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. మతిమరుపు తగ్గుతుంది. అశ్వగంధలో విథనోలైడ్స్ ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. దీని వల్ల గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ఈ టీని తాగుతుంటే శరీర శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. అశ్వగంధ మొక్క వేర్లు లభిస్తే వాటిని తెచ్చి ఎండబెట్టి వాటితో మీరు కూడా పొడి తయారు చేసుకుని నిల్వ చేసుకోవచ్చు. ఈ పొడిని నీటిలో వేసి మరిగించి తరువాత వడకట్టి ఆ నీళ్లు గోరువెచ్చగా ఉండగానే అందులో కాస్త తేనె, నిమ్మరసం కలిపి తాగవచ్చు. లేదా నేరుగా అయినా తాగవచ్చు. ఇలా అశ్వగంధ టీని సేవిస్తుంటే అనేక లాభాలను పొందవచ్చుని నిపుణులు చెబుతున్నారు.




# మీ గోళ్లు ఇలా మారితే మీరు డేంజర్ లో ఉన్నట్లే..!



మనం వైద్యుడి వద్దకు వెళ్లినప్పుడు కళ్లు, నాలుక చూసి ఆరోగ్య పరిస్థితుల గురించి చెబుతుంటారు. అలాగే స్టెతస్కోప్ సాయంతో హార్ట్ రేటు చూస్తారు. నాడి వ్యవస్థను పరిశీలిస్తారు. ఇలా ఎలాంటి పరీక్షలు చేయకుండానే మన శరీరంలోకి కొన్ని భాగాలను చూసి ఆరోగ్యాన్ని అంచనా వేస్తుంటారు వైద్యులు. అయితే గోళ్లలో కూడా ఆరోగ్యం దాగి ఉన్నట్లు మీకు తెలుసా..? అవును.. గోళ్ల రంగును బట్టి అనారోగ్యాన్ని తెలుసుకోవచ్చుని నిపుణులు చెబుతున్నారు. గోళ్లు కెరాటిన్ అనే ప్రోటీన్ తో తయారవుతాయి. ఇవి చేతులు, కాళ్లకు రక్షణ కల్పిస్తాయి. గోళ్ల ఆరోగ్యం మన శరీర ఆరోగ్యానికి సూచికగా చెప్తుంటారు నిపుణులు. గోళ్ల రంగు, ఆకారం, నిర్మాణంలో మార్పులు ఇన్ఫెక్షన్లు, చర్మ వ్యాధులు, మధుమేహం వంటి ఇతర ఆరోగ్య సమస్యలను తెలియజేస్తుందని వివరిస్తున్నారు. గోళ్ల రంగు పూర్తిగా లేదా పాక్షికంగా తెల్లగా ఉంటే అది ఏదైనా గాయం, రక్తహీనత, పోషకాహార లోపం అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇక గోళు చాలా వరకు తెల్లగా ఉండి అంచులు ముదురు రంగులో కన్పిస్తుంటే హెపటైటిస్ వంటి కాలేయ సంబంధిత సమస్యలు ఉండే అవకాశం ఉందని వివరిస్తున్నారు. అలాగే గోళ్లు పసుపు రంగులో ఉంటే అది ఇన్ఫెక్షన్ గా భావించవచ్చని అంటున్నారు. చాలా అరుదుగా థైరాయిడ్, మధుమేహం, సోరియాసిస్ వంటి సమస్యలు ఉన్నప్పుడు కూడా గోళ్లు పసుపు రంగులోకి మారతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే గోళ్లలో కనిపించే మార్పులన్నీ శరీరంలోపల అనారోగ్యాలకు సూచనలు కావు. వేళ్లు, చేతులకు గాయాలైనా, ఇన్ఫెక్షన్లు సోకినా ఆ మార్పులు కన్పిస్తాయని చెబుతున్నారు. ఇక నెయిల్స్ ఆరోగ్యంగా ఉండాలంటే.. ప్రోటీన్ లు, సిలికా, ఐరన్, జింక్ వంటి పోషకాలు అవసరం అని ఆరోగ్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు.






# ఫ్యాషన్ కి కేరాఫ్ అడ్రస్ గా జాన్వీ..



: బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ తాజాగా టొరంటో అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో మెరిసింది. అక్కడ ఈమె వేసుకున్న బంగారు రంగు 'ప్రాడా శారీ' అందరి దృష్టిని ఆకర్షించింది.. ఈ ఎఈఈ లో అందరికంటే జాన్వీ కపూర్ సెంటరాఫ్ అట్రాక్షన్ గా నిలవడంతో జాన్వీ కపూర్ వేసుకున్న ఆ బంగారు వర్ణపు ప్రాడా సారీ గురించి సోషల్ మీడియాలో ఎన్నో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. మరి ఇంతకీ ఈ గోల్డెన్ కలర్ ప్రాడాశారీ స్పెషాలిటీ ఏంటి.? దీని వెనుక ఉన్న కథ ఏంటి.?అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. ! జాన్వీ కపూర్ తాను వేసుకున్న డ్రెస్ తో భారతీయ సంప్రదాయం ఎలాంటిదో ప్రపంచ దేశాలకు చాటి చెప్పింది. ఓవైపు ఫ్యాషన్ గా ఉంటూనే మరోవైపు తన డ్రెస్ తో భారతదేశ గొప్పతనాన్ని ఎఈఈ లో ప్రదర్శించింది.. రియా కపూర్ స్టైల్ చేసిన జాన్వీ కపూర్ వేసుకున్న ఈ ప్రాడా స్ప్రింగ్ 2004 కలెక్షన్ నుండి బంగారు దుస్తులలో బయటికి వచ్చింది.. జాన్వీ కపూర్ వేసుకున్న ఈ ప్రాడా శారీ లుక్ డీకోడింగ్ శారీతో ప్రేరణ పొంది పట్టుతో తయారు చేయబడిన స్ట్రాప్ లెస్ బంగారు వర్ణం శారీ ఇది.. అలాగే జాన్వీ కపూర్ తన భుజాలపై ధరించిన మ్యాచింగ్ కోటు ఆమె అందాన్ని మరింతగా పెంచింది.. తక్కువ మేకప్.. అందమైన జుట్టుతో జాన్వీ కపూర్ అందర్నీ ఆకర్షించింది. అలాగే ఐకానిక్ కొల్హాపురి చప్పల్ నీ రీ క్రియేట్ వెర్షన్ అయిన అప్రజిత టూర్ రూపొందించిన బంగారు పట్టి చెప్పులు.. ఆమె వేసుకున్న డ్రెస్ కి మరింత అందాన్ని తెచ్చిపెట్టాయి. జాన్వీ కపూర్ స్టైల్ చేసిన ఈ ప్రాడా స్ప్రింగ్ 2004 కలెక్షన్ గురించి చూసుకుంటే.. భారతీయ వారసత్వానికి ప్రతీక అయిన మియాసియు ప్రాడా స్ప్రింగ్.. 2004లో దీన్ని ఆవిష్కరించారు.. ఇది సాంస్కృతిక సూచనలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.. జాన్వీ కపూర్ వేసుకున్న ఈ గోల్డెన్ దుస్తులు 1950 నాటి డిజైన్ తో స్ఫూర్తి పొందింది. ఈ ప్రాడా శారీ.. 2004 సేకరణకు చెందిన శారీ సిల్హౌట్ ను గుర్తుకు తెస్తోంది అని ఫ్యాషన్ ప్రియులు కూడా కామెంట్లు చేస్తున్నారు. . ఇలాంటి దుస్తులు భారతదేశ సాంప్రదాయ వస్త్రాల గొప్పతనాన్ని ప్రతిబింబిస్తాయి. అలాగే ఈ దుస్తులను గోల్డెన్ ప్రాడా శారీ అని అంటారు. అలా జాన్వీ కపూర్ ఈ స్పెషల్ డ్రెస్ తో టొరంటో అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో సెంటరాఫ్ అట్రాక్షన్ గా నిలిచింది.

# అందరూ వ్యతిరేకించడం సంజనకి కలిసి వచ్చింది



తెలుగు బిగ్‌బాస్ సీజన్ 9 మొదటి రోజు నుంచే గొడవలతో మొదలైంది. కామనర్స్, సెలబ్రెటీల మధ్య ప్రతి విషయంలోనూ గొడవలు జరుగుతున్నాయి. ముందు రోజు ఎపిసోడ్‌లో సంజన గుడ్డు దొంగతనం ఇష్యూ కొనసాగుతూనే వచ్చింది. ఆమెను రెండు రోజుల పాటు ఓనర్స్ ఇంట్లోకి అనుమతించేది లేదు అని నిర్ణయం తీసుకున్నారు. గురువారం ఎపిసోడ్‌లో ఇంట్రస్టింగ్ పాయింట్స్ ఉన్నాయి. ముఖ్యంగా సంజనను బిగ్‌బాస్ కన్ఫెషన్ రూం కి పిలవడం ద్వారా అందరూ ఆశ్చర్యపోయారు. తాను నిర్మొహమాటంగా, ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడుతాను అని, ఆ విషయం అందరికీ నచ్చడం లేదు అని బిగ్‌బాస్‌తో సంజన చెప్పింది. అంతే కాకుండా చాలా మంది కంటెస్టెంట్స్ ఇంకా మాస్క్ ధరించి, పైకి మంచితనం నటిస్తున్నారు అంటూ బిగ్‌బాస్‌తో చెప్పేసింది. ఆమె నిజాయితికి బిగ్‌బాస్ మెచ్చి పెద్ద అవకాశం ఇచ్చాడు. బిగ్‌బాస్ 9 కెప్టెన్సీ టాస్క్ మొదటి బిగ్‌బాస్ హౌస్ కెప్టెన్ ఎంపికకు సంబంధించిన టాస్క్ కంటెస్టెంట్స్ ను ఎంపిక చేసే బాధ్యత సంజనకి ఇవ్వడం జరిగింది. ఆమె తన తెలివి అంతా ఉపయోగించి తనకు సన్నిహితులను, పోటీ ఇవ్వలేని వారిని ఎంపిక చేసింది. తన పేరును తాను చెప్పుకోవడంతో పాటు హరీష్, ఇమాన్యూల్, శ్రష్టి, పవన్ పేర్లను కెప్టెన్సీ టాస్క్ కి సంజన ఎంపిక చేసింది, ఆ పేర్లను బిగ్‌బాస్ సూచన మేరకు బయటకు వెళ్లి అందరికీ చెప్పింది. కామనర్స్‌లో కొందరు తమ పేరును ఎందుకు ఎంపిక చేయలేదు అంటూ ప్రశ్నిస్తే, కొందరు మాత్రం తమలో తాము అనుకున్నారు. సెలబ్రిటీలు సైతం తమను ఎంపిక చేయనందుకు కాస్త అసహనం వ్యక్తం చేసినట్లుగా కనిపించారు. మొత్తానికి సంజన ఎంపిక విషయంలో కొద్ది సమయం చర్చ జరిగింది. ఆ తర్వాత కెప్టెన్సీ కి కంటెస్టెంట్స్‌గా నిలిచిన వారికి మద్దతుగా నిలిచే వారిని ఎంపిక చేయడం జరిగింది. మొదటి కెప్టెన్‌గా సంజన ఇమాన్యూల్‌కి భరణి, శ్రష్టికి రాము, సంజనకి శ్రీజ, పవన్ కి ప్రియా, హరీష్ కి కళ్యాణ్ సపోర్ట్ చేశారు. వారి సహకారంతో కెప్టెన్సీ టాస్క్‌లో కంటెస్టెంట్స్ గెలుపొందాల్సి ఉంటుంది. టాస్క్ ప్రారంభం అయింది. గురువారం ఎపిసోడ్‌లో టాస్క్ మొదలైంది. కెప్టెన్ ఎవరు అనేది మాత్రం తర్వాత ఎపిసోడ్‌కి పోస్ట్ పోన్ చేయడం జరిగింది. ఇప్పటికే సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం ప్రకారం సంజన మొదటి కెప్టెన్‌గా నిలిచింది. ఆమె టాస్క్ లో చివరి వరకు ఉండటం ద్వారా బిగ్‌బాస్ సీజన్ 9 ఇంటి మొదటి కెప్టెన్‌గా నిలిచింది. ఆమె ఆట తీరుకు బిగ్‌బాస్ సైతం ప్రశంసలు కురిపించారట. శుక్రవారం ఎపిసోడ్‌లో సంజన కెప్టెన్‌గా నిలిచిన తీరును చూడబోతున్నారు. బిగ్‌బాస్ కొత్త ఇంటి కెప్టెన్‌గా సంజన ఎలా ఉంటుంది అనేది ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.


# జాంబీ రెడ్డి' సీక్వెల్.. ఇంటర్నేషనల్ లెవెల్ లో: తేజ సజ్జా

టాలీవుడ్ లో జాంబి జోనర్ లో రూపొందిన చిత్రాలు చాలా తక్కువగా ఉంటాయన్న విషయం తెలిసిందే. అందులో మంచి హిట్ అందుకున్న మూవీ జాంబీ రెడ్డి. కోవిడ్ 19పై సెటైరికల్ గా రాయలసీమ బ్యాక్ డ్రాప్ తో రూపొందిన ఆ సినిమాలో తేజ సజ్జ హీరోగా నటించగా.. టాలెంటెడ్ అండ్ యంగ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహించారు. చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ స్టార్ట్ చేసిన తేజ.. పెద్దవాడు అయ్యాక కీలక పాత్రలో బేబీ మూవీలో నటించి సూపర్ హిట్ అందుకున్నారు. ఆ తర్వాత హీరోగా జాంబీ రెడ్డి సినిమా చేసి మరో విజయం సొంతం చేసుకున్నారు. రీసెంట్ గా హనుమాన్ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ ను దక్కించుకున్నారు. ఇప్పుడు మిరాయ్ తో థియేటర్స్ లోకి వచ్చారు. ఫాంటసీ యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందిన ఆ సినిమాతో కూడా మరో హిట్ అందుకునేలా కనిపిస్తున్నారు. అయితే ఆ మూవీ సెట్స్ పై ఉండగానే మిరాయ్ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తేజతో మరో సినిమాని అనౌన్స్ చేసింది. రాయలసీమ నుంచి ప్రపంచం అంచుల వరకు అంటూ పోస్టర్ పై క్యాప్షన్ ఇచ్చింది. కానీ మూవీ నేమ్ ప్రకటించలేదు. దర్శకుడి పేరు కూడా చెప్పలేదు. కానీ పోస్టర్ బట్టి అది జాంబీ రెడ్డి మూవీనేని అంతా ఫిక్స్ అయ్యారు. ప్రశాంత్ వర్మ స్క్రిప్ట్ ఇస్తారని.. మరో దర్శకుడు సినిమాను తీయనున్నారని తెలుస్తోంది. దీంతో జాంబీ రెడ్డి సీక్వెల్ పై అందరి ఫోకస్ పడింది. ఇప్పుడు ఆ సినిమా గురించి తేజ సజ్జా చేసి కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కనీసం ఇక్కడైనా మెప్పిస్తుందా? జాంబీ రెడ్డి సీక్వెల్ అంతర్జాతీయ స్థాయిలో ఉంటుందని తేజ సజ్జా తెలిపారు. సినిమా మరో రేంజ్ లో ఉంటుందని అంచనాలు పెంచారు. ఎంటర్టైన్మెంట్ మిస్ అవ్వకుండా, ఈసారి అంతర్జాతీయ ప్రేక్షకులకు జాంబీ చిత్రాన్ని అందించాలనుకుంటున్నామని తెలిపారు. ఇప్పటి వరకు మనం ఇంటర్నేషనల్ మూవీ చూస్తున్నామని, ఇప్పుడు ఒకటి మనం కూడా అందించనున్నామని తెలిపారు. అయితే ఇప్పటికే తెలుగు సినిమా సాంకేతిక ప్రమాణాలు పెరిగాయి. అనేక టాలీవుడ్ బడా సినిమాలు ఇంటర్నేషనల్ లెవెల్ లో అలరించేందుకు సిద్ధమవుతున్నాయి. ఇప్పుడు జాంబీ రెడ్డి సీక్వెల్ కూడా అదే కోవలోకి వస్తున్నట్లు తెలుస్తుంది. అదే సమయంలో జాంబీ జోనర్ లో రూపొందించిన సినిమాలు విదేశీ సినీ ప్రేక్షకుల దృష్టి ఎప్పుడూ ఆకర్షిస్తాయి. అందుకే జాంబీ రెడ్డి-2 కూడా క్లిక్ అయ్యే ఛాన్స్ ఉంది. మరేం జరుగుతుందో వేచి చూడాలి.



# 'లిటిల్ హార్ట్స్' మౌళి కామెంట్స్.. ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ బన్నీ వాస్!

90స్ బయోపిక్ తో మంచి క్రేజ్ సంపాదించుకున్న యువ నటుడు తనూజ్ మౌళి ఇప్పుడు లిటిల్ హార్ట్స్ మూవీతో సూపర్ హిట్ అందుకున్న విషయం తెలిసిందే. దీంతో సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా మౌళి పేరే వినిపిస్తోంది. అయితే రీసెంట్ గా మేకర్స్ ఏర్పాటు చేసిన లిటిల్ హార్ట్స్ సక్సెస్ మీట్ లో మౌళి చేసిన పనికి నిర్మాత బన్నీ వాస్ ఉలిక్కిపడి మళ్లీ మామూలు మోడ్ లోకి వచ్చారు. అసలేం జరిగిందంటే? సక్సెస్ మీట్ లో మూవీ టీమ్ కు ముందు థ్యాంక్స్ చెప్పిన మౌళి.. ఆ తర్వాత ఆడియన్స్ గురించి మాట్లాడాంటూ పిచ్చోళ్లా మీరు అంటూ స్టార్ట్ చేశాడు. దీంతో వెనుక ఉన్న బన్నీ వాస్.. ఒక్కసారిగా షాక్ అయ్యారు. ఏమైనా వివాదాస్పదమైన వ్యాఖ్యలు చేస్తారోమోనని భయపడినట్లు కనిపించారు. కానీ ఆ తర్వాత ఒక మంచి సినిమా వస్తే ఇంత సపోర్ట్ చేస్తారా.. అసలు ఎక్స్పెక్ట్ చేయలేదని అని మౌళి అన్నాడు. విష్ణు పోస్ట్ చూశారా? దీంతో వెంటనే ఊపిరి పీల్చుకుని బన్నీ వాస్.. ఫుల్ గా నవ్వేశారు. పక్కనే ఉన్న శివాని కూడా అలానే ఫీల్ అయ్యారు. అయితే ఆ తర్వాత మంచి సినిమా తీశామని తెలుసని, ఫస్ట్ వీక్ లో కొందరు వస్తారని, ఆ నెక్స్ట్ వారం సినిమా బాగా ఆడుతుందని అనుకున్నామని తెలిపాడు మౌళి. అలాగే అంతా ప్రిపేర్ అయ్యామని చెప్పాడు. మంచి సినిమాకు సపోర్ట్ చేస్తారని మరోసారి రుజువైందని, రెండు వారాలు మాత్రమే చిత్రం ఉంటుందేమో అనుకున్నామని తెలిపారు. ప్రేక్షకులు థియేటర్ కు వస్తారో, లేదో అని చాలా భయపడ్డామని చెప్పారు. మొదటిరోజే రూ.2 కోట్లకు పైగా వసూలు చేసిందని, అది సినిమా బడ్జెట్ కంటే ఎక్కువని చెప్పారు. పిచ్చోళ్లయ్యాం మేమంతా అని అన్నారు._! సాయి మార్తాండ్ మంచి సినిమా తీశారని, కొన్ని వారాల పాటు సినిమా ఆడుతుందని తెలిపారు. ఈ వారంలో ఎన్నిసార్లు ఎమోషనల్ అయ్యానో తనకే తెలియదని అన్నారు. ఎంత ప్రేమ చూపించారోనని ఆలోచిస్తున్నట్లు చెప్పారు. ఎవరైనా సినిమా బాలేదంటే చాలు.. నెటిజన్లే వాళ్లను గట్టిగా ఏసుకుంటున్నారని గుర్తు చేశారు. ఇండస్ట్రీలో చాలామంది సినిమా సపోర్ట్ చేస్తూ పోస్ట్ లు పెడుతున్నారని, ఫోన్లు చేస్తున్నారని తెలిపారు. బండ్ల గణేశ్ అన్నకు, రవితేజ గారు, నాని గారు అందరికీ థాంక్స్ అని చెప్పారు. తాను ఈ వారమంతా గాల్లో తేలుతూనే ఉన్నానని, కిందకు దిగనని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇంకా కష్టపడతానని అందరికీ మాట కూడా ఇచ్చారు.



# సీతారామలక్ష్మి మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలి

**పొలిట్ బ్యూరో సభ్యురాలు సీతారామలక్ష్మి కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే అంజిబాబు**



భీమవరం సెప్టెంబర్ 12 తెలుగుదేశం పార్టీ పోలీట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గం ఇంచార్జ్ తోట సీతారామలక్ష్మి పుట్టిన రోజు వేడుకలను శుక్రవారం వారి నివాసంలో నిర్వహించారు. భీమవరం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి నాయకుల సమక్షంలో టిడిపి నియోజకవర్గ కార్యాలయంలో సీతారామలక్ష్మి పుట్టినరోజు కేకును కట్ చేశారు. భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి నిండు నూరేళ్లు అష్టైశ్వర్య ఆరోగ్యాలతో మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలన్నారు. సీతారామలక్ష్మి అంకుతటిత దీక్షతో పని చేస్తారని, వారి సేవలను గుర్తించి టిడిపి అధినేత చంద్రబాబు రాజ్యసభ సభ్యురాలుగా, ఉమ్మడి జిల్లా పార్టీ అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జిగా పోలిట్ బ్యూరో సభ్యురాలుగా అనేక పదవి బాధ్యతలు అప్పగించి వారికి తగిన గుర్తింపును ఇచ్చారని, భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత పదవులకు చేరుకోవాలన్నారు. కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు

# జిల్లా రిజిస్ట్రేషన్ఁడ స్టాంప్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం






భీమవరం సెప్టెంబర్ 12::పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిపార్ట్మెంట్ జిల్లా రిజిస్టర్ కే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఐ ఆర్ సి ఎస్, పశ్చిమ గోదావరి సంయుక్తంగా భీమవరం మరియు తణుకు రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్స్ నందు సబ్ రిజిస్టర్స్ మరియు సిబ్బంది మరియు పబ్లిక్ ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని స్వయంగా రక్తదానం చేయడం జరిగింది. జిల్లా రిజిస్టర్ కార్యాయం తరఫున భీమవరం నందు సబ్ రిజిస్టరల్లు టి ప్రసాద్ రెడ్డి మరియు శ్రీ పి వెంకటేశ్వరరావు అలాగే తణుకు బ్లడ్ సెంటర్ నందు సబ్ రిజిస్టర్స్ శడి రాధా బాయ్, శ్రీ ఏవి కృష్ణంరాజు జి శివయ్య,కె వెంకటపతి రాజు, మరియు సిబ్బంది ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసి అందరికీ ప్రేరణగా నిలిచారు. ఈ రక్తదాన శిబిరంలో భీమవరం మరియు తణుకు రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ల ద్వారా మొత్తం 60 యూనిట్లు రక్తం సేకరించబడింది. రక్తదానంలో పాల్గొన్న సిబ్బందిని అభినందిస్తూ, వారి సేవా స్ఫూర్తి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఐ ఆర్ సి ఎస్ చైర్మన్ ఎం.ఎస్.వి.ఎస్. భద్రి రాజు, వైస్ చైర్మన్ ఒబిలి శెట్టి కనకరాజు, కృష్ణారావు రెడ్ క్రాస్ ఎంసీ మెంబర్ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివ, సీనియర్ కోఆర్డినేటర్ ఎస్.మల్లేశ్వరరావు మరియు రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు. రక్తదాతలకు గుర్తింపుగా ధృవపత్రాలు రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివ మరియు సబ్ రిజిస్టర్స్ చేతుల మీదుగా అందజేశారు.

# 'లక్షలు ఖర్చుపెట్టి పంట సాగు చేస్తే.. యూరియా లేక నష్టం వచ్చే పరిస్థితి'

ఇల్లెందు, సెప్టెంబర్ 12 : లక్షలు ఖర్చుపెట్టి పంటలు సాగు చేస్తే సకాలంలో యూరియా అందక భారీగా నష్టపోయే పరిస్థితి తలెత్తుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం ఇల్లెందు పట్టణం మార్కెట్ యార్డ్ లో ఉన్న సొసైటీ ఎరువుల గోడౌన్ వద్దకు తెల్లవారుజామునే యూరియా కోసం వచ్చిన రైతులు ఉదయం 9 గంటల వరకు లైన్లో నిలబడ్డారు. ఇక విసుగు చెందడంతో వారి. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. లక్షలు పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేశాం.సరైన సమయంలో పంటకు యూరియా వేయకపోతే దిగుబడి తగ్గి తీవ్ర నష్టం వచ్చే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. 10 ఎకరాలు సాగు చేసిన రైతుకి ఒక్క యూరియా బస్తా ఇస్తే ఏ మూలన వేయాలని, ఎక్కడ వేయాలని బాధ వ్యక్తం చేశారు. రైతులకు యూరియా ఇబ్బందులను పట్టించుకోకుండా అధికారులు, రాజకీయ నాయకులు ఇబ్బంది పెడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# మార్క్సిస్ట్ యోధులు సీతారామ్ ఏచూరి, ఆర్ ఎస్. వర్ధంతి




చింతలపూడి : సెప్టెంబర్12. :సిపిఎం పార్టీ అఖిల భారత దివంగత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పూర్వపు పశ్చిమగోదావరి జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి ఆర్.సత్యనారాయణ రాజు(ఆర్ ఎస్ )వర్ధంతి సభను స్థానిక ప్రజాసంఘాల కార్యాలయం వద్ద ఎస్. సూర్య కుమార్ అధ్యక్షతన సభ జరిగింది. ముందుగా ఏచూరి చిత్రపటానికి, ఆర్ఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం పార్టీ మండల కన్వీనర్ పి. పాండురంగారావు మాట్లాడుతూ సీతారామ్ ఏచూరి, సత్యనారాయణ రాజు నైతిక విలువలకు కట్టుబడి ప్రజల క్షేమమే ధ్యేయంగా పనిచేసారని, దేశంలో ప్రజల మధ్యన చిచ్చుపెట్టే మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడారని మత భావజాలంతో పరిపాలన సాగిస్తున్న శక్తులపై లౌకిక శక్తులను ఏకం చేయడానికి ఏచూరి సీతారాం ఎనలేని కృషి చేశారని, దాని ఫలితమే భారత దేశంలో ఇండియా కూటమి ఉద్భవించిందని, వీరు ఇరువురు నిరంతరం ప్రజలు, కార్మికుల సమస్యలపై చట్టసభలలో గలమెత్తినటువంటి వ్యక్తులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు, మహిళా సంఘం నాయకులు, సిఐటియు మండల కన్వీనర్, నత్త వెంకటేశ్వరరావు, ఆర్ వి ఎస్. నారాయణ, డి. సత్యనారాయణ, ఎం. వరలక్ష్మి, కె. అనురాధ, పి. గోప లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గృహం దగ్ధమైన కుటుంబాలకు ఆర్థిక సహాయం...



భీమవరం సెప్టెంబర్ 12 భీమవరం మండల పరిధిలో చిన్న మీరం అంబేద్కర్ సెంటర్లో ఇటీవల కాలంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పాము సుబ్బారావు, సత్యవతి, గార్ల గృహాలు దగ్గమైన కుటుంబాలకు మాల మహానాడు ఆధ్వర్యంలో కాళ్ల మండల అధ్యక్షుడు గుజ్జుల నిరీక్షణ రావు ఆర్థిక సహాయంతో బియ్యం, కూరగాయలు, కిరాణా సరుకులు, జిల్లా అధ్యక్షుడు గుండె నరేష్ బాబు చీరలు బాధిత కుటుంబాలకు అందజేశారు, ఈ కార్యక్రమంలో భీమవరం నియోజవర్గ అధ్యక్షులు మద్ద జైపాల్ ,మండల ఉపాధ్యక్షులు గొల్ల రమేష్, ఉండి నియోజకవర్గ అధ్యక్షులు బండారు బాలసుందరం, ఉండి యువజన అధ్యక్షులు రామకూరి ఆనందం, పాము స్వరూప్ కుమార్ (చిన్ని), గుండె ప్రతాప్, చంటి, రాము మొదలగువారు పాల్గొన్నారు,

# తోట సీతారామలక్ష్మి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు..

భీమవరం సెప్టెంబర్ 12 తెలుగుదేశంపార్టీ పోలీట్బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గం ఇంచార్జ్ తోట సీతారామలక్ష్మి జన్మదినం సందర్భంగా భీమవరం పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. భీమవరం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి నాయకుల సమక్షంలో టిడిపి నియోజకవర్గ కార్యాలయంలో సీతారామలక్ష్మి పుట్టినరోజు కేకును కట్ చేసిన అనంతరం పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి తోట సీతారామలక్ష్మి నిండు నూరేళ్లు అష్టైశ్వర్య ఆరోగ్యాలతో మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలన్నారు. ఏపీఐఐసీ చైర్మన్ పశ్చిమగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షుడు మంతెన రామరాజు మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ పటిష్టతకు తోట సీతారామలక్ష్మి అంకుతటిత దీక్షతో పని చేశారని వారి సేవలను గుర్తించి టిడిపి అధినేత చంద్రబాబు రాజ్యసభ సభ్యురాలుగాను ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పార్టీ అధ్యక్షురాలుగాను భీమవరం నియోజకవర్గ ఇన్చార్జిగాను పోలిట్ బ్యూరో సభ్యురాలుగాను అనేక పదవి బాధ్యతలు అప్పగించి వారికి తగిన గుర్తింపును ఇచ్చారని భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత పదవులకు చేరుకోవాలన్నారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఏపీ మహిళా ఆర్థిక సహకార కార్పొరేషన్ చైర్మన్ పీతల సుజాత మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీకి ఎనలేని సేవలు అందించిన తోట సీతారామలక్ష్మికి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు లభించాలని తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూఘన గతంలో తోట సీతారామలక్ష్మి అధ్యక్షురాలిగా విజయం సాధించమని అదే స్ఫూర్తితో ముందుకు వెళుతున్నామని సీతారామలక్ష్మి సౌరద్యంలో స్థానిక సంస్థల ఎన్నికలలో సంపూర్ణ విజయాన్ని సాధిస్తామన్నారు. పట్టణ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు మద్దుల రాము చెల్లబొయిన గోవింద్ ఆధ్వర్యంలో వికలాంగులకు బియ్యం మరియు దుప్పట్లు పంపిణీ చేశారు. ఏపీ కృష్ణ బలిజ పూసల వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు 10 వార్డుకు చెందిన క్యాన్సర్ పేషెంట్ కు 20 వేలు ఆర్థిక సహాయం బిమవరం పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు గొలగాని రమేష్ 28వ వార్డుకు



చెందిన గుండె చికిత్స చేయించుకున్న వారికి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. తెలుగు మహిళా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాదాసు కనకదుర్గ ఆధ్వర్యంలో భీమవరం పట్టణం బివి రాజు పార్క్ ఎదురుగా ఉన్న ప్రేమాలయం ఆశ్రమంలో వృద్ధులకు పళ్ళు, ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బీమవరం పట్టణ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు మద్దుల రాము చెల్లబోయిన గోవింద్ వీరవాసరం మండల కమిటీ అధ్యక్షులు కొల్లేపర శ్రీనివాస్ వీరవల్లి శ్రీనివాస్ భీమవరం మండల టిడిపి అధ్యక్షుడు కార్యదర్శిలు కొయ్యలగడ్డ గణపతి కోళ్ల సీతారాం భీమవరం ఏఎంసీ చైర్మన్ కలిదిండి సుజాత రామచంద్రరాజు మాజీ చైర్మన్ ఇందుకూరి రామలింగరాజు క్లస్టర్ ఇంచార్జ్ పొత్తురి బాపిరాజు వీరవాసనం ఎంపీపీ వీరవల్లి దుర్గభవాని కూటమి నాయకులతోపాటు ప్రభుత్వ అధికారులు పోలీస్ అధికారులు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

# రోటరీ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు,వివిధ సేవలు

నర్సాపురం సెప్టెంబర్ 12::నర్సాపురం రోటరీ క్లబ్ ను డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్. ఎల్లూరి కళ్యాణ చక్రవర్తి సందర్శించారు. ఈ సందర్భంగా నర్సాపురం ఎంట్రన్స్ రోటరీ నమస్తే చిహ్నం నుండి రోటరీ క్లబ్ సేవా అభివృద్ధి కార్యక్రమాలు ప్రచార ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం ఎంబర్ మన్నార్ కోవెల స్వామివారి దర్శనం, అంజుమన్ హాల్ నందు ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరము ను డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ప్రారంభించారు. ఈ క్రమంలో పాల్గొన్న వారిని ఉద్దేశించి ప్రసంగించారు. రోటరీ క్లబ్ సభ్యులు చేస్తున్న విశిష్టమైన సేవలను అభినందించారు. ఈ శిబిరంలో పట్టణ ప్రజలు, వృద్ధులు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని కంటి పరీక్షలు మరియు చికిత్సలను పొందారు. వీరికి 150 మందికి కళ్ళజోళ్ళు మందులు ఉచితంగా అందించినారు. 20 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్ కోసం పంపనున్న ట్లు తెలిపారు.. సేవా కార్యక్రమంలో భాగంగా... నరసాపురం లెప్రసీహాస్పిటల్ నందు పిల్లలు ఆడుకునేందుకు స్పోర్ట్స్ కిట్ మరియు బిస్కెట్స్ పండ్లు పంపిణీ చేయడం జరిగింది . సంజూస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆర్ట్స్ నందు మొక్క నాటినట్టు ప్రెసిడెంట్ అత్మురి రమాదేవి తెలిపారు. ఒక మెరిట్



స్టూడెంట్ స్కాలర్షిప్ ఇచ్చినట్లు సెక్రెటరీ, ట్రెజరర్ కెజియస్ కుమారి, సమతా కెనడి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అసిస్టెంట్ గవర్నర్ సత్యవతి, డిస్ట్రిక్ట్ సెక్రటరీ బాబి , పోలియో చైర్ పార్థసారథి అతిథులుగా పాల్గొన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి మురళీధర్ స్పాన్సర్ చేసినారు అని రోటరీక్లబ్ ప్రెసిడెంట్ ఆత్మూరి రమ తెలియజేశారు..ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ డి ఐ ఇ తోట శ్రీనివాస్ బాబు,సెక్రటరీ కె జేఎస్ ఎల్ కుమారి,ట్రెజరర్ వి.సమత కెనడీ, మేజర్ డోనర్ రాంకుమార్,బ్రహ్మాజీ, ,సలాది రామారావు, ధవేజీ,విజయకుమార్, తోట శ్రీధర్, ఆకుల రవి బాలు కె.వి కుమార్, బ్రహ్మాజీ, కుమార్, రోటరీ సభ్యులు,స్థానిక పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు రాజధానులు కాదు..వికేంద్రీకరణ అన్నాం

**విజయవాడ-గుంటూరు మధ్య రాజధానితో ఖర్చు తగ్గుతుంది**

**మాయాబజార్తో కోటరీ జేబులు నింపే పనిలో చంద్రబాబు**

**రాజధానిపై మాట మార్చిన వైకాపా నేత సజ్జల**

అమరావాతి,సెప్టెంబర్12 రాజధాని అమరావతిపై వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.. మూడు రాజధానులని అనలేదని, వికేంద్రీకరణ గురించే మాట్లాడామని మాట మార్చారు. విజయవాడ, గుంటూరు మధ్య రాజధాని పెడితే ఖర్చు తక్కువ అవుతుందన్నారు.. అయితే, ఇంతకు ముందు అమరావతిని రాజధానిగా తీసేస్తామని మేం అనలేదన్నారు.. అమరావతిని కలుపుకొని ఢీసెంట్రలైజ్ అన్నాం.. అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం అన్నాం.. మూడు రాజధానులు అని తప్పుడు ప్రచారం చేశారన్నారు.. విజయవాడ, గుంటూరు మధ్య రాజధాని పెడితే శాశ్వత పరిష్కారం అవుతుందున్నారు.. చంద్రబాబు తాను, తన కోటరీ జేబులు నింపుకునే ఆలోచన చేస్తున్నారు.. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు.. అమరావతిని మాయా బజారులాగా కట్టాలని అంటే లక్షల కోట్లు ఖర్చు అవుతుంది.. రాష్ట్రం భరించలేనంత ఖర్చు రాజధానికి అవుతుంది.. చంద్రబాబు రాజధానిని అప్పులు పాలు కాకుండా చూడాలని సలహా ఇచ్చారు. కేంద్రం రాజధానికి డబ్బు ఇస్తే ఎవరికి అభ్యంతరం లేదు.. కానీ, చంద్రబాబు లోను తీసుకొని రాజధాని కడుతున్నారని విమర్శించారు సజ్జల.. అమరావతిని జగన్ అభివృద్ధి చేశారన్న ఆయన... మేం పరిపాలన రాజధాని విశాఖ, న్యాయ రాజధాని కర్నూల్ అనుకున్నాం.. కానీ, మేం అనుకున్నది జరగలేదు.. అమరావతి ప్రాంతంలో రాజధాని కంటిన్యూ అవుతుందని కీలక వ్యాఖ్యలు చేశారు.. అయితే, రాజధాని నిర్మాణం చంద్రబాబు చేతిలో ఉంది.. రాజధాని పూర్తి కాకపోతే వేరే ఆలోచన వచ్చే అవకాశం ఉందన్నారు.. మరోవైపు, రాజధాని మీద శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు సజ్జల.. విజయవాడ, గుంటూరు మధ్య రాజధాని పెడితే మహా నగరం తయారు అవుతుంది.. 500 ఎకరాల్లో రాజధాని సరిపోతుందని వైఎస్ జగన్ గతంలోనే చెప్పారు.. ఈ ప్రాంతంలో ఇప్పటికే పశ్చిమ బైపాస్ అందుబాటులో ఉంది..

# గిరిజన గ్రామాల్లో సిగ్నల్స్ లేక పంట నష్టం సర్వేకు ఆటంకం.. తంటాలు పడుతున్న ఏఈవోలు

కుభీర్ : ఇటీవల కురిసిన భారీ వర్షాల (కారణంగా వరదల వల్ల నష్టపోయిన పంటలను ప్రభుత్వం సర్వే చేయాలని వ్యవసాయ శాఖను ఆదేశించడంతో నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు సర్వేను చేపడుతున్నారు. ఈ క్రమంలో మండలంలోని పలు మారుమూల గ్రామాలకు నెట్వర్క్ సమస్య కొన్నేళ్లుగా వేధిస్తూ వస్తుంది. దీంతో మండలంలోని సిరిపెల్లి నెం1 , 2, 3 గిరిజన తండాలతో పాటు ఫకీర్ నాయక్ తండాలో రెండు రోజులుగా సర్వేకు వచ్చిన ఏఈవోలు నెట్వర్క్ అందక ఫీల్డ్ సర్వేలో ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా శుక్రవారం ఫకీర్ నాయక్ తండాలో పంట నష్టం పై ఫీల్డ్ సర్వేను నిర్వహిస్తున్న ఏఈవో జగదీష్ గిరిజన తండాలోని పలు పశువుల పాకలపై నిచ్చెన సాయంతో ఎక్కి సర్వేను నిర్వహించారు. అయిన గాని సిగ్నల్స్ కోసం గంటల తరబడి నిరీక్షించాల్సి రావడం తో అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు బీఎస్ఎన్ఎల్ కొద్ది రోజుల క్రితం టవర్ను ఏర్పాటు చేసినప్పటికీ కొత్తగా తీసుకున్న మొబైల్ ఫోన్లకు మాత్రమే తక్కువ రేంజ్లో నెట్వర్క్ అందుతోంది. ఇక పాత మొబైల్ ఫోన్లకు అసలు నెట్వర్క్ రావడం లేదని గిరిజనులు ఆరోపించారు. దూర ప్రాంతంలో చదువుకుంటున్న తమ పిల్లలతో , బంధువులతో మాట్లాడాలన్నా గుట్టమీదకు వెళ్లడం, లేదా మిషన్ భగీరథ ట్యాంక్పై ఎక్కి మాట్లాడాల్సిన పరిస్థితులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజన గ్రామాలకు నెట్వర్క్ సదుపాయం కల్పించాలని గిరిజనులు కోరుతున్నారు.

# విశాఖవాసుల కొంగుబంగారం

**కనకమహాలక్ష్మి అమ్మవారు**

విశాఖపట్టణం,సెప్టెంబర్12: శరన్నవరాత్రుల్లో విశాఖ శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపడతారు. విశాఖవాసుల కొంగుబంగారం శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారు. ఉత్తరాంధ్ర వాసులకే గాక సకల తెలుగు జనావళికి సత్యం గల తల్లిగా, కల్పవల్లిగా కోరిన వరాలిచ్చే అమృతమూర్తిగా భాసిల్లుతోంది. బంగారం కొన్నా వెండి కొన్నా తమ ఇంట వివాహ వేడుకలు జరుగుతున్నా బిడ్డ పుట్టినా విశాఖ ప్రాంతవాసులు ఆ విశేషాన్ని కనకమహాలక్ష్మికి నివేదించి, ఆశీస్సులు అందుకోవడం ఇక్కడి ఆచారం. ఇది గోపురం లేని గుడి. మూలవిరాట్టుకు భక్తులు స్వయంగా పూజలు నిర్వహించుకోవడం ఈ క్షేత్ర విశిష్టత. ఏ వేళలో అయినా దర్శించుకునేందుకు వీలుగా 24 గంటలూ తెరిచి ఉంచే ఆలయం ఇది. ఈ అమ్మవారిని సేవించుకున్నా, స్మరించుకున్నా సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని నమ్మకం. కనకమహాలక్ష్మి అమ్మవారు ఈ ప్రాంతాన్ని పాలించిన విశాఖ రాజుల ఇలవేల్పు. ఆమె నెలకొన్న ఈ ప్రాంతంలో ఒకప్పుడు విశాఖ రాజుల కోటబురుజు ఉండేదని, అందుచే తల్లి ఉన్న ఈ ప్రాంతాన్ని బురుజుపేటగా పిలుస్తున్నారు.

## పంచాయతీ కార్మికుల కోసం ధర్నా



మంత్రాలయం(విజయసారథి):గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని సీఐటీయూ మండల కార్యదర్శి జయరాజ్ ఆరోపించారు. మంత్రాలయం ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కనీస వేతనం రూ.26,000, పీఎఫ్, బీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



.మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయం మండల కేంద్రం, గ్రామీణ ప్రాంతాల్లో శనివారం ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని ఏఈ గోవిందు వెల్లడించారు. సబ్ స్టేషన్లలో లైన్లు, ట్రాన్స్ఫార్మర్ల మరమ్మతుల కారణంగా అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు సహకరించాలని తెలిపారు.

## మంత్రాలయం లో ప్రదీప్ రెడ్డి జన్మదిన వేడుకలు

### రాఘవేంద్ర కూడలిలో కేక్ కటింగ్ తో సంబరాలు




మంత్రాలయం(విజయసారథి):వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు మంత్రాలయం నియోజకవర్గం యువ నాయకులు వై ప్రదీప్ రెడ్డి జన్మదిన వేడుకను ఆ పార్టీ శ్రేణులు మంత్రాలయం లో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ప్రదీప్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా వైసిపి మండల అధ్యక్షుడు భీమారెడ్డి, మంత్రాలయం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య ఆధ్వర్యంలో రాఘవేంద్ర కూడలిలో పార్టీ శ్రేణులతో కలిసి సంభరాలతో కేకు కట్ చేసి భీమారెడ్డికి తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గం అభివృద్ధి కొరకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య మండల వైసిపి అధ్యక్షుడు భీమిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కిసాన్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ గా ఏ సూర్య ప్రకాశ్ రెడ్డి

కర్నూలు(విజయసారథి):కర్నూలు జిల్లా కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ గా ఎ సూర్య ప్రకాష్ రెడ్డి నియమితులయ్యారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కామన ప్రభాకర్ రావు విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి కిసాన్ కాంగ్రెస్ సమావేశంలో నియామక పత్రం అందజేశారు. అనంతరం సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ తన మీద నమ్మకంతో కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ గా నియమించిన జాతీయ కాంగ్రెస్ యువ నాయకులు రాహుల్ గాంధీ,ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి, జాతీయ కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ సుఖ పాల్ సింగ్ ఖైరా, ఏఐసీసీ కిసాన్ కాంగ్రెస్ ఏపీ ఇన్చార్జి నీలం రమేష్, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకర్ రావు కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని కర్నూలు జిల్లాలో కిసాన్ కాంగ్రెస్ ను బలోపేతం చేసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూటమి ప్రభుత్వంతో పోరాడతామని సూర్యప్రకాశ్ రెడ్డి తెలియజేశారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రివర్యులు కనుమూరి బాపిరాజు, రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి, కర్నూలు మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కే రాఘవేంద్ర రెడ్డి పాల్గొన్నారు.



## పెద్దాపురం లో వైసిపి పార్టీ ఆధ్వర్యంలో అన్నదాత పోరు విజయవంతం

కాకినాడ(విజయసారథి):కాకినాడ జిల్లాపెద్దాపురం ఆర్డీవో కార్యాలయం ముందు రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోధర్నా కార్యక్రమానికి పిలుపు ఇవ్వడంతో మంగళవారం ముందుగా మున్సిపల్ కార్యాలయం నుండి పెద్దాపురం ఆర్డీవో కార్యాలయం వరకు వైసీపీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు అన్నదాత పోరులో భాగంగా, కూటమి ప్రభుత్వం రైతులకు యూరియా పిండి కొరత కారణంగా అన్యాయం గురించి ప్రశ్నిస్తూ పెద్దాపురం ఆర్డిఓ కార్యాలయ ఏవో మాధవరావు కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోకాకినాడ జిల్లా వైయస్ఆర్ సీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి, దాడిశెట్టి రాజా,మాజీ పార్లమెంటు సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం ఇన్చార్జి, తోట నరసింహం , తుని నియోజకవర్గం ఇన్చార్జి దాడిశెట్టి రాజా, పెద్దాపురం నియోజకవర్గం ఇన్చార్జి దవులూరి దొరబాబు , ప్రత్తిపాడు నియోజకవర్గం ఇన్చార్జి ముద్రగడ గిరిబాబు మరియురాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట శ్రీ రాంజీ ఆధ్వర్యంలో వైసిపి కార్యకర్తలు భారీర్యాలీ చేపట్టారు. వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు, వివిధ విభాగాల అనుబంధ కమిటీల సభ్యులు, రైతులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానినరేంద్రమోడీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు కృషి చేయాలి



.కిర్లంపూడి(విజయసారథి):భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పిలుపుమేరకుజిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు ఆదేశాల మేరకు కాకినాడ జిల్లాకిర్లంపూడి మండలంలో ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు బిజెపి నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు శరకణం రాజబాబు పిలుపునిచ్చారు.ప్రధాని నరేంద్రమోడీ పుట్టినరోజును పురస్కరించుకొని సెప్టెంబర్17 నుండి అక్టోబరు 2 వరకు 15 రోజులపాటు పక్షోత్సవాలను కార్యక్రమాల్లో భాగంగా మండలంలో రక్తదాన శిబిరాలు, మెడికల్ క్యాంపులు, మొక్కలు నాటే కార్యక్రమం కిర్లంపూడి మండల వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమాల్లో బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని నరేంద్ర మోడీ మీద, బిజెపి పార్టీ మీద మనకున్న అభిమానాన్ని చాటుకుని, నిరూపించుకోవడమే కాకుండా ప్రతి కార్యక్రమాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడంతోపాటు, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## అన్ని మతాలను సమానంగా గౌరవిస్తాం.. రాష్ట్ర మంత్రి టీజీ భరత్

### ధర్వేశ్ ఖాద్రి మసీదును సందర్శించిన మంత్రి





కర్నూలు(విజయసారథి):అన్ని మతాలను తాను సమానంగా గౌరవిస్తానని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. నగరంలోని పదవ వార్డులో ఆధునికరించిన ధర్వేశ్ ఖాద్రి దర్గాను రాష్ట్ర మంత్రి టీజీ భరత్ సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మహబూబ్ ఆధ్వర్యంలో మసీదు కమిటీ ప్రతినిధులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మసీదులో విద్యను అభ్యసించే విద్యార్థులకు రాష్ట్ర మంత్రి టీజీ భరత్ చేతుల మీదుగా సైకిల్స్ ను అందజేశారు. అనంతరం మంత్రి టీజీ భరత్ మసీదును ఆధునికరించిన నేపథ్యంలో మసీదు కమిటీ ప్రతినిధులను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ కర్నూల్ నగరంలో కుల, మతాలకు అతీతంగా అందర్నీ కలుపుకొని పోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. అందరినీ కలుపుకొని పోతున్నా... కొందరు తమను కమ్యూనల్ గా ప్రచారం చేస్తారని.. అలా చెప్పిన వారి వ్యాపారాల్లో ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు ఉంటారని చెప్పారు. తమ సంస్థలో అన్ని సామాజిక వర్గాల వారు ఉంటారన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, వారి ఆశీస్సులు నిరంతరం తమపై ఉండాలని ఆకాంక్షించారు. తాము అందరినీ కలుపుకొని కర్నూలు అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో అల్లాహ్ దయతో మీరందరూ గత ఎన్నికల్లో తనకు ఓట్లు వేసి గెలిపించారని, భవిష్యత్తులో ఇదే సహకారం అందించాలని చెప్పారు. మంత్రిగా ఎన్నికై 15 నెలలు గడుస్తుందని ,ఈ 15 నెలల కాలంలో కర్నూల్ నగరంలో ఎలాంటి ఘటనలు జరగకుండా ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని తెలిపారు. తాము సాధ్యమైతే సహకారం అందిస్తామని ఇతరుల మాదిరి మసీదు కమిటీల్లో, ఇతర అంశాల్లో తల దూర్చమని వివరించారు. తాము మొదటి నుంచి ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, తమతో ఉన్నవారు కూడా తమ ఆలోచనలను పంచుకుంటూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. తాము ఎవరికైనా సహాయం చేస్తే అందులో వచ్చిన లాభాలను వారు కూడా సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నారని, ఇది మంచి పరిణామం అని చెప్పారు. మహబూబ్ ఆధ్వర్యంలో ధర్వేశ్ ఖాద్రి మసీద్ ను చక్కగా ఆధునికరించారని తెలిపారు. అలాగే మహమ్మద్ వక్ఫ్ కాంప్లెక్స్ కేర్ టేకర్ కమిటీ ప్రతినిధులు కూడా చక్కటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, అందులో భాగంగానే ఈ మసీదుకు బాడీ ఫ్రీజర్ బాక్స్ ను అందజేశారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. వక్ఫ్ బోర్డు కాంప్లెక్స్ ను మరింత అభివృద్ధి చేసి పేద ముస్లింలకు సహాయం చేసే విధంగా ముందుకు వెళ్తామని చెప్పారు. అనంతరం మసీదు కమిటీ ప్రతినిధి మహబూబ్ తదితరులు మాట్లాడుతూ కర్నూల్ నగరంలో కుల మతాలకతీతంగా సేవలు అందించడంలో టీజీవి కుటుంబం అందరికీ ఆదర్శప్రాయమని చెప్పారు. ముఖ్యంగా రాష్ట్ర మంత్రి టీజీ భరత్ గత 15 నెలల కాలంలో కర్నూల్ నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. రానున్న కాలంలో కర్నూలు మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేపాల్‌లో చిక్కుకున్న 44మంది నంద్యాల వాసులు

### తమవారిని రప్పించాలంటూ మంత్రి ఫరూఖ్‌కు వినతి

### వెంటనే అధికారులతో మాట్లాడిన మంత్రి ఫరూక్

నంద్యాల,సెప్టెంబర్12:నేపాల్‌లో 'జెన్‌జీ' ఉద్యమం తీవ్ర ఉద్రిక్తతలు, విధ్వంసానికి దారి తీసింది.. నేపాల్‌లో కొనసాగుతున్న ఉద్రిక్తతల వేళ.. అక్కడ చిక్కుకున్న తెలుగు వారిని క్షేమంగా తీసుకురావడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుండగా.. ఈ సమయంలో.. ఏపీకి చెందిన మరో 44మంది టూరిస్టులు అక్కడ చిక్కుకున్న వార్తలు కలవరపెడుతున్నాయి.. నంద్యాల నుండి ముక్తినాథ్ యాత్రకు వెళ్లి , నేపాల్ లో చిక్కుకున్నారు 44 మంది యాత్రికుల బృందం.. దీంతో, మంత్రి ఫారూఖ్ ను యాత్రికుల కుటుంబ సభ్యులు ఆశ్రయింయారు.. వెంటనే హోంమంత్రి అనిత , జిల్లా కలెక్టర్ రాజకుమారితో మాట్లాడిన మంత్రి ఫరూక్.. ఆ కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పారు.. ఇక, 14వ తేదీన యాత్రికులను రప్పించడానికి ఏర్పాట్లు– చేశారు కలెక్టర్ రాజకుమారి.. అయితే, షోలే ట్రావెల్స్ ద్వారా 3వ తేదీన 12 రోజుల ముక్తినాథ్ యాత్రకు బయలుదేరి వెళ్లింది 44 మంది భక్తుల బృందం.. ఈ టీమ్‌లో నంద్యాల, కర్నూలు, ప్రొద్దుటూరు, పోరుమావిళ్ల, సున్నిపెంటవాసులు ఉన్నట్టుగా చెబుతున్నారు..

## ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా భారీ బహిరంగ సభ



కర్నూలు(విజయసారథి):సెప్టెంబర్ 17 భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన మరియు విశ్వకర్మ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని ఉద్దండ రాయిని పాలెం విశ్వకర్మ మహా యజ్ఞం భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతున్నది ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రథసారథి పివిఎన్ మాధవ్, ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రంగుల గోపి శ్రీనివాస్ ఆదేశాల మేరకు కర్నూల్ జిల్లా విశ్వకర్మ సంఘ పెద్దలు కుల వృత్తి సంఘాలు శిల్ప కారులు. కమ్మరి. కుమ్మరి. వడ్రంగి. స్వర్ణకారులు. ఆధ్వర్యంలో విజయవాడలో భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరుతున్నాం ఈ సమావేశానికి బిజెపి ఆఫీస్ మీడియా సమావేశం నిర్వహించడం జరిగినది బిజెపి నాయకులు ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళి నాయుడు ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు బిజెపి ఓబీసీ మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చామకూర వీరప్ప ఒబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ నాయుడు విశ్వకర్మ ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర నాయకులు సోమయాచారి విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షులు మదనమోహన ఆచారి బిజెపి ఓబీసీ మోర్చా నాయకులు తేజం తదితరులు పాల్గొన్నారు.

## గండేపల్లి నూతన ఎంపీడీవో గా కర్రీ హరికృష్ణ సత్యా రెడ్డి బాధ్యతలుస్వీకరణ



కాకినాడ(విజయసారథి):కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజవర్గం గండేపల్లి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా ప్రమోషన్ పై వచ్చిన కర్రీ హరికృష్ణ సత్యారెడ్డి బాధ్యత స్వీకరించి జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈయన ఎప్పటి వరకు కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం డిప్యూటీ ఎంపీడీవో గా పనిచేస్తూ ప్రమోషన్ రావడంతోగండేపల్లి ఎంపీడీవో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇన్చార్జి ఎంపీడీవో గా పనిచేసిన కర్రీ చంద్ర రావు నూతన ఎంపీడీవో హరికృష్ణ సత్య రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా హరికృష్ణ సత్యారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, నియోజవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ సహకారంతో మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించే విధంగా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కర్రి చంద్రరావు, ఈవోపీఆర్డి ఐ ఎన్ శ్రీనివాస్, జెడ్. రాగంపేట కార్యదర్శి తరంగిణి తదితరులు పాల్గొన్నారు.

## ఏలేరు జలాశంలోకి అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ 10 లక్షలు చేప పిల్లల విడుదల

కాకినాడ(విజయసారథి):జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్ ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మరియు మత్స్యశాఖ అధికారులతో కలిసి శుక్రవారం సాయంత్రం ఏలేశ్వరం ప్రాజెక్టు సంబంధించినఏలేరు జలాశయంలో పది లక్షల చేప పిల్లలను విడుదల చేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ చేప పిల్లల విడుదల ద్వారా స్థానిక మత్స్యకారుల జీవనోపాధిని బలోపేతం చేయడం, వారికి స్థిరమైన ఆదాయ మార్గాలను అందించడం, వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. జలాశయంలో చేపల పెంపకం ద్వారా ఏలేరు పరిసర గ్రామాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి, కుటుంబాల ఆర్థిక స్వావలంబనకు దోహదపడతాయి అన్నారు..ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి, వారి సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉంది. ఆధునిక పథకాలు, శిక్షణ కార్యక్రమాలు, సబ్సిడీ నిధులు అందించి వారి జీవితం మరింత సుస్థిరంగా మారేలా కృషి చేస్తుందన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను మత్స్యకారులు సక్రమంగా వినియోగించుకుని లబ్ధి పొందాలని . ప్రతి మత్స్యకారుడు, ప్రతి మత్స్యకార కుటుంబం ప్రగతి పథంలో నడవాలని, వారి జీవితం సంతోషంగా, సమృద్ధిగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను అని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమానికి అధికారులు, స్థానిక ప్రజలు, మత్స్యకారులు మరియు ఎన్డీఏ కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.




PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT UTTEJITHA PRINTERS, H.No.801, BUDHAWARPETA, KURNOO 518001,A.P, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com